విశాలాంధ్ర
కృష్ణా జిల్లా

సమస్యాత్మక ప్రాంతాల్లో కేంద్ర సాయుధబలగాల కవాతు

విశాలాంధ్ర బ్యూరో, మచిలీపట్నం : మచిలీపట్నం రూరల్ పరిధిలోని సమస్యాత్మక గ్రామాల్లో కేంద్ర సాయుధ బలగాలతో శనివారం పోలీసుల కవాతు నిర్వహించారు. జిల్లా ఎస్పీ అద్నాన్ నయీం అస్మి ఆదేశాల మేరకు బందరు సబ్ డివిజన్ , మచిలీపట్నం రూరల్ పోలీస్ స్టేషన్ పరిధిలోని కోన, పల్లె తుమ్మలపాలెం, పోలాటితిప్ప గ్రామాలలో బందరు డీఎస్పీ మహ్మద్ అబ్దుల్ సుభాన్ పర్యవేక్షణలో రూరల్ ఎస్ఐ నాగేంద్ర ప్రసాద్, రూరల్ పోలీస్ స్టేషన్ ఎస్ఐ చాణక్య, పద్మ, సిబ్బంది, కేంద్ర సాయుధ బలగాల ఆధ్వర్యంలో ఫ్లాగ్ మార్చ్ కొనసాగింది. ప్రశాంత వాతావరణంలో సార్వత్రిక ఎన్నికలు-2024ను నిర్వహించడమే లక్ష్యంగా పోలీసులు ప్రజల్లో ఉన్న భయాందోళనను పోగొట్టి, రాజ్యాంగం ద్వారా సంక్రమించిన ఓటు హక్కును స్వేచ్ఛగా వినియోగించుకునేలా ప్రశాంత వాతావరణం కల్పించడమే పోలీసుల ధ్యేయమని ప్రజల్లో భరోసా కల్పించారు. అలాగే గ్రామ పరిధిలో ఎలాంటి గొడవలు అల్లలు జరిగిన వెంటనే పోలీసు వారి దృష్టికి తీసుకురావచ్చని వివరాలు తెలిపిన వారి సమాచారం గోప్యంగా ఉంటుందని, నిష్పక్షపాత పారదర్శకమైన ఎన్నికల నిర్వహించడానికి ప్రజలందరూ సహకరించాలని ప్రజల్లో అవగాహన కల్పించారు.

సాయుధ దళాలతో గ్రామాల్లో..

విశాలాంధ్ర-కూచిపూడి : ఈ ఏడాది మే నెలలో జరగనున్న సార్వత్రిక ఎన్నికలు సందర్భంగా శనివారం సెంట్రల్ ఆర్మడ్ దళాలతో కూచిపూడి పోలీస్ స్టేషన్ పరిధిలోని పలు గ్రామాలలో పోలీస్ కవాతు నిర్వహించారు. పామర్రు సీఐ సుభాకర్,కూచిపూడి ఎస్సై టీ శ్రీనివాస్ పర్యవేక్షణలో కొనసాగిన ఈ కవాతు మండలంలో సమస్యాత్మక గ్రామాలైన భట్ల పెనుమర్రు, పెడసనగల్లు, అయ్యంకి, గ్రామాలలో నిర్వహించారు. ఈ బృందం జాతీయ పతాక రూపశిల్పి పింగళి వెంకయ్య జన్మస్థానమైన భట్లపెనుమర్రు గ్రామంలో వెంకయ్య విగ్రహానికి, మహాత్మా గాంధీ విగ్రహానికి సలాంలు(సెల్యూట్) చేసి తమ గౌరవాన్ని ప్రకటించారు.

ఎన్నికల ప్రవర్తన నియమాలపై సమావేశాలు

విశాలాంధ్ర-పెదపారుపూడి : దేశవ్యాప్తంగా జరగబోతున్న సార్వత్రిక ఎన్నికలను దృష్టిలో పెట్టుకుని మండలంలోని తొమ్మిది సచివాలయాల పరిధిలోని ప్రభుత్వ అధికారులకు ఎన్నికల ప్రవర్తన నియమావళి పై అవగాహన ఎంపీడీవో టీ. సీతా మహాలక్ష్మి, ఈవోపీఆర్డి వంగ వంశీ శనివారం మండలంలోని అన్ని గ్రామాల పంచాయతీ కార్యాలయాలలో సమావేశాలు నిర్వహించారు. ఈ సందర్భంగా యలమర్రు, వెంట్రప్రగడ, పెదపారుపూడి, దోసపాడు, భూషణ గూళ్ళ తదితర గ్రామాలలో మండల, గ్రామస్థాయి అధికారులకు ఎన్నికల సమయంలో చేయవలసినవి చేయదగినవి తదితర విషయాలపై వివరించారు. ఈ కార్యక్రమంలో అన్ని గ్రామాల పంచాయతీ కార్యదర్శులు, సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

బీఎస్పీ అవనిగడ్డ నియోజకవర్గ అభ్యర్థిగా నాగేశ్వరరావు

విశాలాంధ్ర-ఘంటసాల : బహుజన సమాజ్వాది పార్టీ అవనిగడ్డ నియోజకవర్గం అభ్యర్థిగా ఆ పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు గుంటూరు నాగేశ్వరావును నియమించినట్లుగా రాష్ట్ర అధ్యక్షులు బొక్క పరంజ్యోతి తెలిపారు. ఈ సందర్భంగా ఆ పార్టీ రాష్ట్ర అధ్యక్షులు నాగేశ్వరరావుకి అనేక సూచనలు సలహాలు ఇవ్వడం జరిగింది. జనాభాలో 80 శాతం ఉన్నటువంటి బహుజనులను కేవలం ఓటు బ్యాంకు గానే చూస్తూ ఇప్పుడు ఉన్న అధికార ప్రతిపక్ష పార్టీలు అభివృద్ధి చేయకుండా మోసం చేస్తున్నాయని, విషయాన్ని బహుజనులకు అర్థమయ్యేలాగా బోధించి వారికి అండగా ఉండి పార్టీని గెలుపు దిశలో ప్రయాణం చేసేలాగా చూడాలని ఆయన ఆశ భావం వ్యక్తం చేశారు. అనంతరం జిల్లా ఉపాధ్యక్షులు అవనిగడ్డ బిఎస్పి అభ్యర్థి గుంటూరు నాగేశ్వరరావు మాట్లాడుతూ ఇప్పటివరకు నియోజకవర్గంలో చేసిన పనుల వల్ల ప్రజలకు చాలా దగ్గరయ్యానని ఇకపై నియోజకవర్గ ప్రజల హక్కుల రక్షణకు వారి అభివృద్ధి ఎలా సాధ్యమో చేసి చూపిస్తానని ఖచ్చితంగా బహుజన్ సమాజ్ పార్టీని గెలుపు దిశగా తీసుకెళతానని అన్నారు.....ఇప్పటివరకు అన్యాయమైన ప్రజల పక్షనా పోరాటం చేస్తానని,ఎన్నికల నియమావళి ప్రకారం ఎలా పనిచేయాలో కార్యకర్తలకు ఒకరోజు శిక్షణ ఇస్తానని అన్నారు .....ఈ కార్యక్రమంలో నియోజకవర్గ అన్ని మండలాల అధ్యక్షులు మరియు మండల కమిటీ నాయకులుపాల్గొన్నారు.

తాగునీటి సమస్య పరిష్కారానికి చర్యలు

విశాలాంధ్ర బ్యూరో, మచిలీపట్నం: వేసవిలో జిల్లాలో గ్రామాల్లో తాగునీటి సమస్య ఏర్పడకుండా అన్ని చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ పి. రాజాబాబు అధికారులను ఆదేశించారు. రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె. ఎస్. జవహర్ రెడ్డి శనివారం జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి తాగునీటి సరఫరా, భూగర్భ జలాలు, ఉపాధి హామీ అంశాలపై సమీక్షించారు. స్థానిక క్యాంపు కార్యాలయం (కలెక్టర్ బంగ్లా)నుండి జిల్లా కలెక్టర్ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి వీసీలో పాల్గొన్నారు.ఉపాధి హామీ పథకం క్రింద జిల్లా ప్రగతి గురించి సి.ఎస్ కు వివరిస్తూ జిల్లాలో 73 లక్షల పని దినాల కల్పన లక్ష్యంకాగా, 72.07 లక్షల పని దినాలు కల్పించి 98.72 శాతం లక్ష్యాన్ని సాధించినట్లు, సరాసరి ఒక్కో కుటుంబానికి 47.68 పని దినాలు కల్పించినట్లు, 17,428 కుటుంబాలకు వంద రోజుల పని దినాల కల్పన పూర్తి చేసినట్లు తెలిపారు. జిల్లాలో తాగునీటి చెరువులు నింపుటకు గ్రామాల నీటి అవసరాలు తీర్చుటకు వేసవిలో తాగునీటి సమస్య ఏర్పడకుండా ఈసారి 5000 క్యూసెక్కుల నీటిని కాలువల ద్వారా విడుదల చేయాలని, తద్వారా బంటుమిల్లి, కృత్తివెన్ను వంటి తాగునీటి ఎద్దడి గల మండలాల్లో కాలువ శివారు ప్రాంతాలకు కూడా నీరు చేరుతుందని సిఎస్ కు కలెక్టర్ వివరించారు.అనంతరం కలెక్టర్ అధికారులతో మాట్లాడుతూ వాటర్ కన్జర్వేషన్, చెరువుల పునరుద్ధరణ పనులపై దృష్టి పెట్టాలన్నారు. అమృత్ సరోవర్ పథకం అమలు, ఫామ్ పాండ్స్ ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలన్నారు. వేసవిలో జిల్లాలో గ్రామాల్లో తాగునీటి సమస్య ఏర్పడకుండా అన్ని ముందస్తు చర్యలు చేపట్టాలన్నారు. తాగునీటి పథకాలన్నీ సక్రమంగా పనిచేసేలా చూడాలని అవసరమైన ఫిల్టర్ బెడ్లు మరమ్మత్తులు చేపట్టాలన్నారు. తాగునీటి నీటిమట్టాలు నివేదిక ఇవ్వాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో డ్వామా పీడీ జీవి సూర్య నారాయణ, జిల్లా ఆర్డబ్ల్యుఎస్ అధికారి టి. శివ ప్రసాద్ పాల్గొన్నారు.

భగత్ సింగ్ వర్ధంతి

విశాలాంధ్ర-మచిలీపట్నం : చిన్ననాటి నుండే పోరాట పటిమ కలిగిన వ్యక్తి భగత్ సింగ్ అని సీపీఐ నాయకులు మోదుమూడి రామారావు అన్నారు. శనివారం స్థానిక సీపీఐ కార్యాలయంలో భగత్ సింగ్ వర్ధంతి నిర్వహించారు. సీపీఐ నియోజకవర్గ సహాయ కార్యదర్శి ఓడుగు చైతన్య కుమార్ ఆయన చిత్రపటానికి పూలమాల వేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యువతకు భగత్‌సింగ్ ఆదర్శ నీయుడని, ఆయన అడుగుజాడల్లోనే ప్రతి ఒక్కరు నడవాలని ఆయన పిలుపునిచ్చారు. దేశం కోసం ఆయన ప్రాణాలు సైతం తృణప్రాయముగా త్యాగం చేసిన మహనీయుడని ఆయన కొనియాడారు. బిజెపి కేంద్రంలో ఉండి దేశాన్ని సర్వనాశనం చేస్తుందని, మన మధ్యలో మత కలహాలు తీసుకొని వచ్చి లబ్ధిపొందాలని చూస్తుందని, నేటి యువత మత్తు పదార్థాలకు బానిసలై జీవితాలన్నీ సర్వనాశనం చేసుకుంటున్నారని, మీరందరూ చైతన్యమై భగత్‌సింగ్‌ను ఆదర్శంగా తీసుకుని ముందుకు సాగాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో సీపీఐ నాయకులు యర్రంశెట్టి ఈశ్వరరావు, మోదుమూడి నాగరాజు, లక్ష్మి, తురక లక్ష్మణరావు, బాబి, అల్లం శ్రీనివాస్, పొన్నూరు శ్రీనివాస్, సంఘం రెడ్డి దేవి వరప్రసాద్, బండి రాఘవమ్మ, షేక్ జానమ్మ తదితరులు పాల్గొన్నారు.

సిలికానాంధ్ర ఆలోచనలు అద్భుతం : జ్ఞానమణి

విశాలాంధ్ర బ్యూరో, మచిలీపట్నం : అమెరికాలోని సిలికానాంధ్ర విశ్వవిద్యాలయ ఆలోచనలు, అవిష్కరణలు విద్యార్థి లోకానికి ఎంతో ఉపయుక్తంగా ఉంటాయి అని కృష్ణా విశ్వవిద్యాలయం ఉపకులపతి ఆచార్య జి జ్ఞానమణి పేర్కొన్నారు. శనివారం సిలికానాంధ్ర విశ్వవిద్యాలయం ' జనరేటీవ్ ఏఐ తో విప్లవాత్మక మార్పులు - వెక్టర్ డేటాబేస్ పాత్ర ' అనే అంశం పై నిర్వహించిన వెబినార్ లో ప్రారంభోపన్యాసం చేసిన ఆయన మాట్లాడుతూ, తెలుగు రాష్ట్రాలలో ప్రభావం కోల్పోతున్న మాతృభాషకు అమెరికాలోఆదరణపొందేలాకృషి చేయడం గర్వించదగ్గ పరిణామం అన్నారు. సిలికానాంధ్ర విశ్వవిద్యాలయ తో అవగాహన ఒప్పందం చేసుకోవడం జరిగిన తరువాత తొలి అంకం ఈ వెబెనార్ అని, ఒక కొత్త పదాన్ని కనుగొని వెక్టార్ డేటాబేస్ ద్వారా అభివృద్ధి చేయడం కొత్త పరిణామం అన్నారు. సిలికానాంధ్ర విశ్వవిద్యాలయం చీఫ్ అకాడమిక్ ఆఫీసర్ రాజు చామర్తి మాట్లాడుతూ ఎటువంటి లాభాపేక్ష లేకుండా తమ విశ్వవిద్యాలయం విద్యార్థులకు తగురీతిలోసేవలుఅందిస్తుందని,ముఖ్యంగా భారత దేశం నుండి సంప్రదిస్తూన్న కంప్యూటర్ సైన్స్ విభాగం విద్యార్థులకు ప్రత్యేక ప్రత్యేక ఆసక్తి తో తోడ్పాటును అందిస్తున్నామని చెప్పారు. ఈ వెబినార్ లో రిజిస్ట్రార్ ఆచార్య కె శోభన్ బాబు, ఇంజినీరింగ్ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ విజయ కుమారీ, ఫార్మసీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ రాంబాబు, సిలికానాంధ్ర కంప్యూటర్ సైన్స్ విభాగం డీన్ డా ఎన్ వెంకట్ గుడివాడ తదితరులు పాల్గొన్నారు.

'పది' పరీక్షా కేంద్రాలు తనిఖీ

విశాలాంధ్ర-కూచిపూడి : మొవ్వ మండలంలోని ఏడు పరీక్ష కేంద్రాలలో శనివారం నిర్వహించిన జనరల్ సైన్స్ పేపరు పరీక్షకు రెగ్యులర్, సప్లమెంటరీ విద్యార్థులు 57 మంది గైర్హాజరైనారు. ఈ విషయాన్ని మండల విద్యాశాఖ కార్యాలయ డిఈఓ మురళీకృష్ణ పేర్కొన్నారు. కూచిపూడి, మొవ్వ - ఏ, మొవ్వ -బి కేంద్రాలను ఫ్లయింగ్ స్క్వాడ్ సభ్యులైన గుడివాడడివైఈవో.ఐ. పద్మారాణి, ఘంటసాల మండల పరిషత్ పర్యవేక్షకులు శ్రీనివాస చందు, మచిలీపట్నం ఆర్.ఎస్.ఐ బృందం తనిఖీలు నిర్వహించారు. అలాగే కూచిపూడి ఎస్సై టి శ్రీనివాస్ కూచిపూడి కేంద్రాన్ని పరిశీలించారు. ఈఏడు కేంద్రాలలో రెగ్యులర్ విద్యార్థులు 556 మందికి 553 మంది, ప్రైవేటు విద్యార్థులు 149 మందికి 95 మంది హాజరైనారు. ఫ్లయింగ్ స్క్వాడ్ బృందం ఆయా కేంద్రాల సి ఎస్ సి హెచ్ ఎస్ కే బి సుబ్రహ్మణ్యం (కూచిపూడి), కే శిరీష (మొవ్వ ఏ), కే మాధవి (మొవ్వబి) ల నుంచి వివరాలు సేకరించారు.

సుబ్రహ్మణ్యేశ్వర స్వామి సేవలో అదనపు న్యాయశాఖ కార్యదర్శి

విశాలాంధ్ర-మోపిదేవి : వల్లీ దేవసేన సమేత సుబ్రహ్మణ్యేశ్వర స్వామి వారిని ప్రభుత్వ అదనపు న్యాయ శాఖ కార్యదర్శి వి. సునీత దంపతులు శనివారం దర్శించుకున్నారు. ఆలయ అర్చకులు స్వాగతం పలకగా, స్వామివారిని దర్శించుకొని నాగపుట్టలో పాలు పోసి మొక్కులు చెల్లించుకున్నారు. ఈ కార్యక్రమంలో ఏజిపి నరహరశెట్టి ఈశ్వరరావు, ఆలయ సుపర్నెండెంట్ బొప్పన సత్యనారాయణ, యస్.ఐ వీరవెంకట సత్యనారాయణ, అవనిగడ్డ బార్ అసోసియేషన్ అధ్యక్షులు సనకా రఘురామ ప్రసాద్ లు పాల్గొన్నారు.

'నర్తనశాల'కు ప్రేక్షకుల నీరాజనాలు

విశాలాంధ్ర-కూచిపూడి : నాట్య క్షేత్రమైన కూచిపూడి అగ్రహారంలో గత నాలుగు రోజులుగా శ్రీ బాలా త్రిపుర సుందరి సమేత రామలింగేశ్వర స్వామి వార్షిక కళ్యాణ మహోత్సవాల సందర్భంగానిర్వహిస్తున్న కళ్యాణ మహోత్సవాల కార్యక్రమాలు లో శనివారం ప్రదర్శించిన నర్తనశాల (కూచిపూడి నృత్య రూపకం) కార్యక్రమాలుగా తలమానికంగా నిలిచింది. పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయం శ్రీ సిద్ధేంద్ర యోగి కూచిపూడి నాట్య కళా పీఠం ప్రధానాచార్యులు, కేంద్ర సంగీత నాటక అకాడమీ అవార్డు గ్రహీత, కేంద్ర సంగీత నాటక అకాడమీ సభ్యులు, కళా రత్న డాక్టర్ వేదాంతం రామలింగ శాస్త్రి కలం నుంచి జాలువారినృత్య దర్శకత్వంలో కొనసాగిన నర్తనశాల కథాంశం పండిత పామరులకు విధితమే!. కీచకునిగా వేదాంతం రామలింగ శాస్త్రి కూచిపూడి నాట్యంలో తనకున్న అపారమైన అనుభవాన్ని రంగరించి ప్రదర్శించి పలువురు మెప్పు పొందారు. డి.వి.ఎస్. శాస్త్రి సంగీతం సమకూర్చగా గాత్ర సహకారం తోపాటు సహాయ దర్శకునిగా కూడా అండదండలుగానున్నడాక్టర్ వేదాంతం వెంకటదుర్గా భవాని నట్టువాంగాన్ని సైతం నిర్వహించి కార్యక్రమానికి జీవం పోశారు.

తిరుమల తిరుపతి దేవస్థానం సహకారంతో శ్రీ రామలింగేశ్వర స్వామి దేవాలయంలో నిర్వహిస్తున్న సాంస్కృతిక కార్యక్రమంలో భాగంగా శనివారం వేదాంతం షణ్ముఖప్రియ (విజయవాడ) సంగీత విభావరి శ్రవణానందకరంగాసాగి పలువురి ఆకట్టుకుంది. సంగీత నాట్య కుటుంబానికి చెందిన ప్రముఖ కూచిపూడి నాట్యాచార్యుడు కీర్తిశేషులు వేదాంతం సీతారామశాస్త్రి మనుమరాలు షణ్ముఖప్రియ ఆలపించిన కీర్తనలు రసజ్ఞులైన ప్రేక్షకులను అలరింపచేశాయి. ఈమె గాత్రానికి మృదంగంపై పసుమర్తి హరనాథశాస్త్రి, వయోలన్పైపాణ్యం దక్షిణామూర్తి సహకరించారు. కళాకారులకు దేవాలయ పాలకమండలి తరపున జ్ఞాపికలతో, ప్రశంశాపత్రాలతో, అంగవస్త్రాలతో సత్కరించారు. ఈ కార్యక్రమాలను జ్యోతి ప్రజ్వలన చేసి అంబాపరాకు దేవి ప్రార్థన అనంతరం కొనసాగించారు.

చిరుధాన్యాలతో చిన్నారులకు ఆరోగ్యం

విశాలాంధ్ర-పమిడిముక్కల: మహిళలు గర్భవతులు గా వున్న సమయంలో చిరుధాన్యాలు ఎక్కువగా తీసుకుంటే పుట్టబోయే శిశువు ఆరోగ్యంగా ఉంటారని పామర్రు ఐసిడిఎస్ సిడిపిఒ భానుశ్రీ అన్నారు.శనివారం తాడంకి -1 అంగన్వాడీ కేంద్రంలో పోషణ పక్వాడ ముగింపు పక్షోత్సవాలు నిర్వహించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పామర్రు సెక్టార్ పరిధిలో ఈ నెల 3వ తేది నుండి 23 వరకు ఈ పక్షోత్సవాలు జరిగాయని తెలిపారు.దీనిలో బాలింతలు, గర్భవతులు, కిషోర్ బాలికలు పోషకాలు గల ఆహారం తీసుకోవాలని, రక్తహీనత, ఆరోగ్య సమస్యలు తలెత్తకుండా ఉంటాయని అన్నారు.ఈ లక్ష్యంతో స్త్రీ శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో పోషక పక్వాడ కార్యక్రమాలు నిర్వహిస్తోందని తెలిపారు.ఈ కార్యక్రమంలో తాడంకి,మంటాడ అంగన్వాడీ కేంద్రాల ఉపాధ్యాయులు ఎస్.రాజేశ్వరి జె.శివ రత్నం టి.అరుణ కుమారి కె.కృష్ణవేణి బి.వెంకట కుమారి,గంగా భవాని వై. పద్మావతి కె.భవాని ఆశావర్కర్లు గర్భవతులు బాలింతలు తదితరులు పాల్గొన్నారు.

దప్పిక తీర్చేందుకు చలివేంద్రాలు

విశాలాంధ్ర -కూచిపూడి : కూచిపూడి బస్టాండ్ లోని కృష్ణాపురం రోడ్డు ఆటో స్టాండ్ లో శనివారం ఏర్పాటు చేసిన మంచినీటి చలివేంద్రాన్ని ఎస్సై టి శ్రీనివాస్ ప్రారంభించారు. వేసవి దప్పికతీర్చడంకోసం బాటసారులకు, ప్రయాణీకులకుచలివేంద్రాలు ఉపయోగ పడతాయని, పరిశుభ్రమైన చల్లటి మంచినీటిని ప్రజలకు అందజేయాలని ఎస్ఐ శ్రీనివాస్.పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్టీసీ బస్ స్టేషన్ మాజీ కంట్రోలర్ పావులూరి వెంకటేశ్వరరావు, ఆటో స్టాండ్ ప్రెసిడెంట్ ఆలీ, కృష్ణాపురం, వీరంకిలాకు రూట్ ఆటో డ్రైవర్లు, పలువురు ప్రయా ణీకులు పాల్గొన్నారు.

భగత్ సింగ్ పోరాట స్ఫూర్తితో కదంతొక్కాలి

విశాలాంధ్ర-విజయవాడ (గాంధీనగర్) : భగత్ సింగ్ పోరాట స్ఫూర్తితో రానున్న ఎన్నికల్లో యువతను మోసం చేసిన జగన్మోహన్‌రెడ్డిని ఓడించాలని ఆల్ ఇండియా జై హింద్ పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు నాగిరెడ్డి దశరథ రామ్‌రెడ్డి పిలుపునిచ్చారు. శనివారం గాంధీనగర్‌లోని ప్రెస్‌క్లబ్‌లో ఆల్ ఇండియా జై హింద్ పార్టీ అధ్వర్యంలో భారత స్వాతంత్ర్య సమర వీరత్రయం షహీద్ భగత్ సింగ్,రాజగురు, సుఖదేవ్‌ల 93వ వర్ధంతి సందర్భంగా ఒక సమావేశం నిర్వహించారు.ముందుగా భగత్ సింగ్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.అనంతరం ఆయన మాట్లాడుతూ ఇక్కడ ఉన్న రాష్ట్రంలో జగన్,కేంద్రంలో మోడీని ఓడిస్తేనే యువతకు,ప్రజలకు భవిష్యత్తు ఉంటుందని లేకుంటే నియంతల పాలన కొనసాగుతుందని హెచ్చరించారు. బ్రిటీష్ వలస పాలనపై అనాడు భగత్ సింగ్, రాజ్‌గురు,సుఖదేవ్‌లు పోషించిన ప్రాత యువతలో నేటికి కొనసాగుతుందన్నారు.బ్రిటిష్ వలస పాలన పోయి నిజమైన స్వేచ్ఛ,ఆర్థిక అసమానతులు లేని స్వాతంత్ర్యం కావాలని ఆశించిన వారిలో ఎంతో మంది ఉన్నారన్నారు. భగత్‌సింగ్ పేరంటే యువతరానికి ప్రేరణ,దేశభక్తి,జాతీయత కలుగుతుందన్నారు.నేటి ప్రభుత్వాలు సామాజ్యవాదుల దోపిడికి,అణచివేతకు తోడ్పడే ఆర్థిక విధానాలను వేగంగా అమలు చేస్తున్నారన్నారు. రాజ్యాంగ బద్ధంగా పనిచేయవలసి సంస్థలను తమకు అనుకూలంగా మార్చుకుని ప్రశ్నించే వారిని అణిచి వేయాలని ప్రయత్నిస్తున్నారు. ఇటువంటి దుష్టప్రయత్నాలు వలన యువత భవిష్యత్తు అందోళకరంగా మారుతుందన్నారు. ఇటువంటి వారి పట్ల యువత,విద్యార్థులు అప్రమత్తంగా ఉండాలని కోరారు.డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ రచించిన రాజ్యాంగం ప్రకారం దళిత బహుజనులకు రాజ్యాధికారం లభించినప్పుడే ఆయన కన్న కలలు నెరవేరుతాయని అయితే నేటి పాలకులు పథకాలు, రిజర్వేషన్లు కల్పిస్తూ మోసం చేస్తూన్నారన్నారు.ప్రస్తుతం జరుగుతున్న ఎన్నికల్లో అన్ని స్థానాలలో పోటీ చేసి ప్రత్నాయ పద్దతిలో బడుగులకు రాజ్యాధికారం లభించే విధంగా పోరాటం చేస్తున్నామన్నారు. ఎస్సీ,ఎస్టీ, బిసీ,మైనార్టీలకు ఆర్థికపరమైన రిజర్వేషన్లు కల్పించినప్పుడే సమసమాజం ఏర్పడుతుందని ఆ విధంగా కృషి చేయడమే తమ లక్ష్యమన్నారు. భవిష్యత్తులో ఎలాంటి భూ వివాదాలు లేని వ్యవస్థను తీసుకొస్తామన్నారు.ఈ సమావేశంలోఅమరావతి బకాస అధ్యక్షులు పోతుల బాలకోటయ్య, ఆమ్ ఆద్మీ పార్టీ నాయకులు ఫణి రాజు,కందుల పరమేష్, నవరంగ్ కాంగ్రెస్ పార్టీ జాతీయ అధ్యక్షులు షేక్ జలీల్,సిరం శెట్టి నాగేంద్రరావు,కనకం శ్రీనివాసరావు, తదితరులు పాల్గొన్నారు.

మంటాడ వెంకన్న గ్రామోత్సవం

విశాలాంధ్ర-పమిడిముక్కల: మంటాడలోని అలివేలు మంగమ్మ పద్మావతి సమేత వైకుంఠ వెంకటేశ్వర స్వామి, శ్రీదేవి భూదేవి సమేత కళ్యాణ వేంకటేశ్వరస్వామి వార్ల వార్షిక బ్రహ్మోత్సవాలు వైభవంగా జరిగాయి.శనివారం శ్రీ స్వామివార్ల గ్రామోత్సవం కన్నులపండువగా నిర్వహించారు.ఈ సందర్భంగా మహిళలు కోలాటం, భజనలు చేయగా అర్చకులు వేదపఠనం తో గ్రామంలో శ్రీ స్వామి వారికి భక్తులు హారతులు సమర్పించారు.భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా ఇ.ఓ. మాధవీలత ఏర్పాట్లు పర్యవేక్షించారు.ఈ కార్యక్రమంలో వంశపారంపర్య ధర్మకర్త అగస్త్యరాజు రామ్మోహన రావు దంపతులు పాల్గొన్నారు.

'పది' పరీక్షలకు 17 మంది గైర్హాజరు

విశాలాంధ్ర-అవనిగడ్డ : 10 వ తరగతి పరీక్షలకు శనివారం 631 మంది విద్యార్థులకు గానూ 17 మంది గైహాజరయ్యారు. అవనిగడ్డలో ప్రభుత్వ ఉన్నత పాఠశాల, శ్రీ చైతన్య స్కూల్, ఎన్.ఆర్.ఐ వికాస్ స్కూల్స్‌లో 10 వ తరగతి పరీక్షా కేంద్రాలు ఏర్పాటు చేశారు. శనివారం పరీక్షలు జరుగుతున్న ఫిజికల్ సైన్స్ (పిఎస్) పేపర్‌కు మొత్తం 631 మంది విద్యార్థులకు గానూ 17 గురు విద్యార్థులు పరీక్షలకు గైహాజరైనట్లు ఎం.ఇ.ఓ ఎన్ శివశంకరరావు తెలిపారు. ఎన్.ఆర్.ఐ వికాస్ స్కూల్‌లో 230 మంది విద్యార్థులకు గానూ 227 మంది హాజరై ముగ్గురు గైహాజరు కాగా, 11 మంది గైహాజరైయ్యారు.

నగర పంచాయతీ కార్యాలయము- ఉయ్యూరు

బహిరంగ వేలం నోటీసు ప్రకటన

ఆర్.ఓ.సి.నెం. 344/2021/ఎ1 — తేది : 13-03-2024

ఉయ్యూరు నగర పంచాయతీనకు సంబంధించి 2024-25 సం॥మునకు అనగా ది. 01-04-2024 నుండి 31-03-2025 వరకు కూరగాలయ మార్కెట్లు నందు మరియు నగర పంచాయతీ పరిధిలో రోజువారి రుసుము (ఆశీలు)ను వసూలు చేసుకొను హక్కును గుత్తకు ఇచ్చుటకు ది. 27-03-2024వ తేదీ ఉదయం గం.11.00 లకు నగర పంచాయతీ కార్యాలము నందు మునిసిపల్ కమీషనర్ వారిచే గాని లేదా వారి అనుమతి పొందిన వారిచే గాని బహిరంగ వేలం పాట నిర్వహించబడును. సదరు పాటలలో పాల్గొను వారు ఈ క్రింది షరతులకు మరియు 2023-24 గెజిట్ నిబంధనలకు లోబడి పాటలో పాల్గొవలెను.

వ.నెం.	వేలం వివరములు	గుత్త కాలము	సాల్వెన్సీ	పాటకు ముందు చెల్లించవలసి డిపాజిట్లు
1	రోజువారి మార్కెట్టు ఆశీలు	2024-25	రూ.5,00,000/-	రూ.2,50,000/-

పై పేర్కొన్న సాల్వెన్సీ 2024వ సం॥ములో మునిసిపల్ కమీషనర్ వారిచే గాని లేదా తహశీల్దార్ వారిచే గాని జారీ చేయబడినదై ఉండి సంబంధిత ఆస్తి దస్తావేజుల నకలు మరియు ఇ.సి.లను జగపరచవలెను. ఇతర వివరములు ఆఫీసు పనిచేయు వేళలలో స్వయముగా రెవెన్యూ విభాగములోని ఎ1 గుమస్తా వారి నుండి పొందగలరు.

కమిషనర్, ఉయ్యూరు నగర పంచాయతి

ప్రకటన

నా క్లయింటు N.T.R జిల్లా, విజయవాడ (అర్బన్) మండలం, M.G రోడ్డు, రిప్పుల్స్ మాల్ డోర్ నెం.40-1-155 కాపురస్తులు బాబు లాల్ L. షా గారి కుమారులు చంపత్ లాల్ B. జైన్ గారు నాకు ఇచ్చిన సంజాయిషీ ప్రకారం యావన్మందికి తెలియజేయునది ఏమనగా...

నా క్లయింటు తాలూకు ఒరిజినల్ దస్తావేజు నెం.1203/2006 గా నర్రా సుబ్బారావు గారి కుమారుల్లు నర్రా సురేష్, నర్రా శివాజి శ్రీనివాస్ గార్ల వద్ద క్రయం పొందిన R.S.No.47/5 రులో A.C. 0.75 సెంట్ల మెరక భూమిని SRO గన్నవరం వారి వద్ద రిజిస్టర్ కాబడిన ఒరిజినల్ దస్తావేజు మరియు ఒరిజినల్ దస్తావేజు నెం.1245/2006 గా అరవపల్లి కృష్ణరావు గారి భార్య శ్రీమతి రాజ్యలక్ష్మి @ రాజ్య లక్ష్మమ్మ గారి వద్ద క్రయం పొందిన R.S.No.47/4 లో దాఖల A.c. 1.07 సెంట్ల మెరక భూమిని SRO గన్నవరం వారి వద్ద రిజిస్టర్ కాబడిన ఒరిజినల్ దస్తావేజులు ది.20.03.2024 వ తారీఖున గన్నవరం గాంధీబొమ్మ సెంటర్‌లో జిరాక్స్ నిమిత్తముగా తీసుకురాగా సదరు దస్తావేజు జారిపోయినది. సదరు ఒరిజినల్ దస్తావేజులు దొరికిన యెడల ఈ దిగువ అడ్రస్ కు అందజేసినచో తగిన పారితోషికం ఇవ్వబడును.

ప్రదేశం: గన్నవరం
తేది :23-03-2024

ఇట్లు: సిహెచ్. అంజయ్య
న్యాయవాది/నోటరి
గన్నవరం, సెల్: 8985670762

ప్రకటన

నా క్లయింటు N.T.R జిల్లా, విజయవాడ (అర్బన్) మండలం, M.G రోడ్డు, రిప్పుల్స్ మాల్ డోర్ నెం.40-1-155 కాపురస్తులు బాబు లాల్ L. షా గారి కుమారులు చంపత్ లాల్ B. జైన్, మదన్ లాల్ B. బోటియా, అశోక్ కుమార్ B. జైన్ గార్లు నాకు ఇచ్చిన సంజాయిషీ ప్రకారం యావన్మందికి తెలియజేయునది ఏమనగా...

నా క్లయింటు తాలూకు ఒరిజినల్ దస్తావేజు నెం.1162/2006 గా నర్రా సుబ్బారావు గారి కుమారుల్లు నర్రా సురేష్, నర్రా శివాజి శ్రీనివాస్ గార్ల వద్ద క్రయం పొందిన R.S.No.47/7 రులో A.C. 4.72 సెంట్ల మెరక భూమిని SRO గన్నవరం వారి వద్ద రిజిస్టర్ కాబడిన ఒరిజినల్ దస్తావేజు ది.20.03.2024 వ తారీఖున గన్నవరం గాంధీబొమ్మ సెంటర్‌లో జిరాక్స్ నిమిత్తముగా తీసుకురాగా సదరు దస్తావేజు జారిపోయినది. సదరు ఒరిజినల్ దస్తావేజులు దొరికిన యెడల ఈ దిగువ అడ్రస్ కు అందజేసినచో తగిన పారితోషికం ఇవ్వబడును.

ప్రదేశం: గన్నవరం
తేది :23-03-2024

ఇట్లు: సిహెచ్. అంజయ్య
న్యాయవాది/నోటరి
గన్నవరం, సెల్: 8985670762

ప్రజలకు ఆర్థిక భరోసా : ఉప్పాల

విశాలాంధ్ర-కృత్తివెన్ను : వచ్చే శాసనసభ ఎన్నికల్లో తనను ఆదరించి గెలిపించాలని.... తీర ప్రాంత గ్రామాలను అభివృద్ధి పరుస్తానని ఉప్పాల రాము ప్రజలకు హామీ ఇచ్చారు. శనివారం ఆయన కార్యకర్తలతో కలిసి నీలిపూడి గ్రామంలో ఇంటింటా ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రతి ఇంటికి వెళ్లి తనను ఆదరించి గెలిపించాలని కోరారు. మరోసారి వైసీపీ పార్టీకి, జగన్మోహన్‌రెడ్డికి అవకాశం ఇవ్వాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ప్రజలకు ప్రత్యక్ష నగదు బదిలీ ద్వారా ఆర్థిక భరోసా కల్పించిన ఘనత తమ ప్రభుత్వానిదని ఆయన ప్రజలకు వివరించారు. మరింతగా ప్రజలకు సంక్షేమ కార్యక్రమాలు నేరుగా అందాలంటే తమ పార్టీకి మరొక అవకాశం ఇవ్వాలని కోరారు. జగన్మోహన్ రెడ్డిది ఉత్తుత్తి హామీలు ఇచ్చి ప్రజలను మోసగించే నైజం కాదని అన్నారు. ఇచ్చిన ప్రతి హామీని అమలు చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ కూనసాని గరుడ ప్రసాద్, ఆర్టీసీ రీజనల్ చైర్మన్ పిన్నింటి మహేష్, జడ్పిటిసి సభ్యురాలు మైలా రత్నకుమారి, ఏఎంసీ చైర్మన్ కొల్లాటి గంగాధరరావు, వైఎస్ఆర్సిపి మండల కన్వీనర్ వైధాని వెంకటరాజు, పిఎసిఎస్ అధ్యక్షులు కూనసాని లక్ష్మోజీ, పిఎసిఎస్ మాజీ అధ్యక్షులు పాసిం సుబ్రహ్మణ్యం, పట్టపు నాని, కొక్కిలిగడ్డ బాపూజీ, జన్యావుల ఝాన్సీ తదితరులు పాల్గొన్నారు.

విశాలాంధ్ర
ఎన్టీఆర్ జిల్లా

భగత్ సింగ్ స్ఫూర్తితో
దేశాన్ని కాపాడుకుందాం

విశాలాంధ్ర-ఇబ్రహీంపట్నం : మన దేశాన్ని దురాక్రమణ చేసి 200 సంవత్సరాలు దేశ సంపదను కొల్లగొట్టి భారతదేశాన్ని బానిస దేశంగా పేద దేశంగా మార్చిన బ్రిటీష్ సామ్రాజ్యవాదులను మన దేశం నుండి తరిమి కొట్టేందుకు దీర్ఘకాలం మహోధృతంగా స్వాతంత్ర్య సంగ్రామంలో విప్లవ జ్వాలలు రగిలించి యువకులను కథన రంగంలోకి ఉరకలెత్తించి బ్రిటీష్ పాలకులను గడగడలాడించిన విప్లవ జ్వాలలు సర్దార్ భగత్ సింగ్ రాజగురు సుఖదేవ్ వంటి వీరుల త్యాగాల స్ఫూర్తితో మన దేశాన్ని రాజ్యాంగాన్ని లౌకిక ప్రజాస్వామ్యాన్ని కాపాడుకుందామని ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షులు, సీపీఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు సిహెచ్ కోటేశ్వరరావు పిలుపునిచ్చారు. విప్లవ వీరులు భగత్ సింగ్‌రాజు గురుశుకదేవుల 93వ వర్ధంతిని పురస్కరించుకొని శనివారం మైలవరం నియోజకవర్గంలో వివిధ కేంద్రాలలో జరిగిన వర్ధంతి కార్యక్రమాలకు ముఖ్యఅతిథిగా పాల్గొని సిహెచ్ కోటేశ్వరరావు ప్రసంగించారు. స్వాతంత్రయ పోరాటంలో బ్రిటీష్ సైనికులతో పోరాడి వీరమరణం పొందిన అల్లూరి సీతారామరాజు ఝాన్సీ లక్ష్మీబాయి సుభాష్ చంద్రబోస్ కర్తార్ సింగ్ లాలాజపతిరాయ్ చంద్రశేఖర్ ఆజాద్ తదితర సమరయోధుల త్యాగాలను వివరించారు ఆ మహాయోధుల త్యాగాల స్ఫూర్తితో మత కుల ప్రాంతీయ భాషోన్మాదాలను రెచ్చగొడుతూ రాజ్యాంగ విలువలను సమాధి చేసి మనస్మృతి పాలన పరం చేయాలని నియంతలులా కుట్రలు చేస్తూ మోడీ అమిత్షాల సారథ్యంలో బిజెపి ప్రభుత్వాన్ని గద్దెదించి మన దేశాన్ని మన రాజ్యాంగాన్ని లౌకిక ప్రజాస్వామ్యాన్ని సంరక్షించుకోవాల్సిన బాధ్యత మనందరిపై ఉన్నదని అన్నారు. సీపీఐ మహిళా సమాఖ్య వ్యవసాయ కార్మిక సంఘం యువజన సంఘాల ఆధ్వర్యంలో పోరాట నగర్ సాయన్నపాలెం రంగాపురం తదితర గ్రామాలలో వీరుల ఫోటోలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు ఈ కార్యక్రమాలకు ఆయా గ్రామాల సీపీఐ జిల్లా సహాయ కార్యదర్శి బుద్ది రమేష్, మహిళా సమాఖ్య జిల్లా అధ్యక్షురాలు సిహెచ్ దుర్గా కోటేశ్వరరావు, అడపా సుబ్బారావు, నాగు బాణావతు పెద్దబాలునాయక్, రత్నకుమారి, మార్త లక్ష్మి, తదితరులు నాయకత్వం వహించారు.

చిల్లకల్లులో వెల్ బేబీ.. పో

విశాలాంధ్ర-పెనుగంచిప్రోలు : పోషణ పక్వాడ పక్షోత్సవాల్లో భాగంగా చిల్లకల్లు ఐసిడిఎస్ ప్రాజెక్టు సిడి పిఓ లక్ష్మి భార్గవి ఆదేశాల మేరకు సూపర్‌వైజర్ ఉషారాణి ఆధ్వర్యంలో స్కూల్‌లో వెల్ బేబి పో శనివారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎం ఎస్ కే లు ఆశ లు అంగన్వాడీ వర్కర్లు ఆయాలు పిల్లలు, తల్లులు పాల్గొన్నారు.

పోలింగ్ కేంద్రాలను పరిశీలించిన కమిషనర్ స్వప్నిల్

విశాలాంధ్ర-విజయవాడ కార్పొరేషన్ : విజయవాడ సెంట్రల్ నియోజక వర్గం రిటర్నింగ్ ఆఫీసర్, నగరపాలక సంస్థ కమిషనర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ శనివారం సెంట్రల్ నియోజకవర్గంలోని పోలింగ్ కేంద్రాలను పరిశీలించారు. నియోజక వర్గంలోని బీఆర్‌టీఎస్ రోడ్‌లోని ఎస్‌టీవీఆర్ మున్సిపల్ స్కూల్ పోలింగ్ కేంద్రాన్ని పరిశీలించారు. స్కూల్ ప్రాంగణంలో ఎన్నికల ప్రవర్తన నియమావళిని, పాఠశాల ప్రాంగణం, తరగతి గదులను పరిశీలించి ఎన్నికల నిర్వహణకు ఎటువంటి సమస్యలు, ఇబ్బందులు కలగకుండా ఉండేలా చూసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఎన్నికల ప్రవర్తన నియమావళి ఉల్లంగించే విధంగా ఏవీ ఉండరాదని ఆయా విభాగాల అధికారులను హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పలువురు అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

ప్రజాస్వామ్యాన్ని గెలిపించండి...
ధనస్వామ్యాన్ని ఓడించండి

విశాలాంధ్ర-విజయవాడ (వన్‌టౌన్): రానున్న అసెంబ్లీ, పార్లమెంట్ ఎన్నికల్లో ప్రజాస్వామ్యాన్ని గెలిపించాలని, ధనస్వామ్యాన్ని ఓడించాలని సీపీఐ ఎన్టీఆర్ జిల్లా కార్యదర్శి దోనేపూడి శంకర్, నగర కార్యదర్శి జీ.కోటేశ్వరరావు ప్రజలకు పిలుపునిచ్చారు. విజయవాడ పశ్చిమ నియోజకవర్గం లెనిన్ భవన్‌లో డివిజన్ పార్టీల కార్యదర్శుల సమావేశం పి.తాతా రావు అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా శంకర్, కోటేశ్వరరావులు మాట్లాడుతూ రాజకీయాల్లో విలువలు దిగజారుతున్న కాలంలో వాటిని కాపాడటానికి కమ్యూనిస్టుల పాత్ర ముఖ్యమైందన్నారు.ఇది ప్రజలు గుర్తించాలన్నారు. ప్రజలకు ఎర్రజెండా ఉద్యమ పోరాట పటిమ, వాటి ఫలితాలు తెలుసని అన్నారు. నిబద్ధత, నిజాయితీగా పనిచేసే కమ్యూనిస్టులను గెలిపించుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. ఎటు అధికారం వస్తే అటువైపు వెళుతున్న నాయకులకు ఈ ఎన్నికల్లో ప్రజలు బుద్ధి చెప్పాలని కోరారు. నమ్మిన సిద్ధాంతం, ఆశయం కోసం పనిచేస్తున్న కమ్యూనిస్టులను ప్రజలు ఆదరించాలన్నారు. కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వానికి కులం, మతం, మత విద్వేషాలు రగిల్చడం తప్ప ప్రజా సమస్యల పరిష్కారం, అభివృద్ధి పట్టడం లేదని విమర్శించారు. ప్రజా సమస్యను వెలికి తీసి వాటి పై యుద్ధం చేస్తామని చెప్పారు. నేడు అన్ని ఎన్నికలూ డబ్బులతో కూడుకున్నవని ఆవేదన వ్యక్తం చేశారు. కమ్యూనిస్టులకు డబ్బులు ఖర్చు పెట్టే శక్తితో పాటు, ఆ అవసరం కూడా లేదని తెలిపారు. ప్రజలకు డబ్బులు అలవాటు చేసేది కార్పొరేట్ రాజకీయాలేనన్నారు. ఆ డబ్బులను ప్రజలు తిరస్కరించే రోజులు వస్తాయని ఆశాభావం వ్యక్తం చేశారు. ప్రజల సమస్యలను అసెంబ్లీ, పార్లమెంట్లో అభ్యర్ధులు ప్రస్తావించలేకపోయారన్నారు. కమ్యూనిస్టులు మాత్రమే ప్రస్తావించి పరిష్కారానికి పాటుపడుతారని చెప్పారు. నగర సమగ్రాభివృద్ధికి కమ్యూనిస్టుల పాత్ర మరవలేనిదని, పశ్చిమ నియోజకవర్గం ఎమ్మెల్యేగా తమ్మిన పోతురాజు, ఉప్పలపాటి రామచంద్రరాజు, కే.సుబ్బరాజు, షేక్.నాసర్ వలి, మేయర్లుగా టీ.వెంకటేశ్వరరావు, లంకా గోవిందరాజులు, అయితా రాములు నగర అభివృద్ధికి కృషి చేశారని గుర్తు చేశారు. రాబోయే ఎన్నికల్లో పశ్చిమ నియోజకవర్గంలోని సీపీఐ అభ్యర్ధిని గెలిపించుకోవాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో నగర సహాయ కార్యదర్శి నక్కా వీరభద్రరావు, కార్యదర్శివర్గ సభ్యులు బుట్టి రాయప్ప, మూలి సాంబశివరావు, తాడి పైడయ్య, పంచదార్ల దుర్గాంబ, కొట్టు రమణరావు తదితరులు పాల్గొన్నారు.

భగత్‌సింగ్ 93వ వర్ధంతి

విశాలాంధ్ర-విజయవాడ (కృష్ణలంక) : స్వాతంత్ర్య సమరయోధుడు, తన పోరాటంతో తెల్లదొరల గుండెల్లో రైళ్లు పరుగెత్తించిన సర్దార్ భగత్‌సింగ్ 93వ వర్ధంతి కృష్ణలంక చలసానినగర్‌లోని సిద్దెం కృష్ణారెడ్డి భవన్ వద్ద ఏఐవైఎఫ్ ఆధ్వర్యంలో సీపీఐ నగర కార్యవర్గ సభ్యులు సంగుల పెరయ్య అధ్యక్షతన శనివారం ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా భగత్‌సింగ్ చిత్ర పటానికి సంగుల పెరయ్య, ఏఐవైఎఫ్ నగర సహాయ కార్యదర్శి గుంజా క్రాంతి కుమార్, ఏఐవైఎఫ్ మాజీ నగర నాయకులు పాశం ఆంజనేయులు, ఏఐవైఎఫ్ 18వ డివిజన్ అధ్యక్ష్యులు షేక్ నజీర్, ఏఐవైఎఫ్ 18వ డివిజన్ కార్యదర్శి సంగుల నాగబాబు, ఏఐవైఎఫ్ 18వ డివిజన్ సహాయ కార్యదర్శి కూరాకుల మునేష్ పూలమాలలు వేసి ఘనంగా వాళులు అర్పించారు. చిన్న వయస్సులోనే దేశ స్వాతంత్ర్యం కోసం ఆయన చేసిన ప్రాణత్యాగాన్ని స్మరించుకున్నారు. సదర్ధార్ భగత్‌సింగ్ ఆశయ సాదనకు నేటి యువత కృషి చేయాలని, అదే ఆయనకు మనమిచ్చే ఘనమైన నివాళి అని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో యవజన నాయకులు, సభ్యులు, కార్యకర్తలు, సానుభూతి పరులు, స్థానిక యువత పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

నందిగామలో కాగడాల ప్రదర్శన

విశాలాంధ్ర-నందిగామ: రైతు సంఘం, ఏఐవైఎఫ్ ఆధ్వర్యంలో భగత్‌సింగ్ 93వ వర్ధంతి సందర్భంగా స్థానిక ఆజాద్ సెంటర్‌లో భగత్ సింగ్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళు లర్పించారు. పలు వీధుల్లో కాగడాల ప్రదర్శన నిర్వహించారు. ఈ సందర్భంగా రైతు సంఘం జిల్లా కార్యదర్శి చుండూరు వెంకట సుబ్బారావు మాట్లాడుతూ వ్యాపారం పేరుతో బ్రిటిష్ వారు మన దేశంలో చొరబడి దేశాన్ని పాలించే స్థాయికి ఎదిగారు దాదాపు రెండు వందల సంవత్స రాలు దేశ పౌరుల్ని చిత్ర హింసలకు గురి చేశారు దేశ పౌరులను బానిసలుగా మార్చారు మతాల మధ్య కులాల మధ్య చిచ్చు పెట్టి విభజించి పాలించారు. అలాంటి సమయంలో దేశ స్వాతంత్ర ఉద్యమంలో ఒక యువకిశోరం సర్దార్ భగత్ సింగ్ దేశ స్వాతంత్ర ఉద్యమం లో పాల్గొన్నారు.బ్రిటిష్ వాళ్ళని నిద్ర లేకుండా చేశాడు బ్రిటిష్ వాళ్ళని గడగడ లాడించిన వ్యక్తి సర్దార్ భగత్ సింగ్ 23 సంవత్సరాల అతి చిన్న వయసులో దేశ స్వాతంత్ర ఉద్యమంలో వీరోచిత పోరాటం చేసిన వ్యక్తి సర్దార్ భగత్ సింగ్ నేటి యువత సర్దార్ భగత్ సింగ్ ను ఆదర్శంగా తీసుకో వాలి ఈ కార్యక్రమం లో సిపిఐ నియోజకవర్గ సహాయ కార్యదర్శి కట్టా చామంతి, ఏఐవైఎఫ్ నందిగామ డివిజన్ కార్యదర్శి మన్నే హనుమంతరావు, ఏఐవైఎఫ్ కార్యకర్తలు, సిపిఎం నాయకులు చనుమోలు సైదులు, గోపాల్ కఠారపు గోపాల్, లాల్ సలాం, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

తిరువూరులో...

తిరువూరు సీపీఐ సుంకర వీరభద్రరావు భవన్‌లో శనివారం భారత దేశ స్వాతంత్ర్యం కోసం ప్రాణాలర్పించిన భారత దేశ విప్లవ విర కిషోరాలు, సర్దార్ భగత్ సింగ్, రాజ్ గురు సుఖదేవ్‌ల 93వ వర్ధంతి జరిగింది. ఈ సందర్భంగా అఖిల భారత యువజన సమైక్య ఆధ్వర్యంలో నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో ఏఐవైఎఫ్ మాజీ నాయకులు తూము కృష్ణయ్య, ఏఐవైఎఫ్ మాజీ నాయకులు ఎస్ కే నాగుల మీరా, ఏఐవైఎఫ్ మాజీ నాయకులు మాలపాటి ఉదయ్, ఏఐవైఎఫ్ తిరువూరు జిల్లా కార్యదర్శి ఎస్కే సుభాని ఏఐవైఎఫ్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

చెక్ పోస్టుల వద్ద నిఘా



విశాలాంధ్ర-విజయవాడ (కృష్ణలంక)/నందిగామ/తిరువూరు : సాధారణ ఎన్నికల నేపథ్యంలో మద్యం, బబ్బు, విలువైన వస్తువులు తరలించే అక్రమార్కుల ఆటకట్టించేందుకు చెక్ పోస్టుల వద్ద నిరంతర నిఘా ఏర్పాటు చేసినట్లు జిల్లా కలెక్టర్ ఎస్.ఢిల్లీరావు తెలిపారు. కలెక్టర్, నగర పోలీసు కమిషనర్ కాంతిరానా టాటా శనివారం ప్రకాశం బ్యారేజీ వద్ద వాహనాల తనిఖీని పరిసించటంతో పాటు ఇబ్రహీంపట్నం, తిరువూరు, మైలవరం పరిదిలోని వివిధ డిస్ట్రిబ్యూషన్, రిసెప్షన్ సెంటర్లును పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ జిల్లాలో 21 చెక్ పోస్టుల కార్యకలాపాలను ఎప్పటికప్పుడు పరిశీలించటంతో పాటు లోపాలు ఐవైనా ఉంటే వెంటనే చక్కదిద్దుతున్నట్లు తెలిపారు. నగదు సీజరస్ పరిశీలనకు జిల్లాస్థాయి కమిటీ పని చేస్తోందని రూ.10లక్షలకు మించితే ఐటీకి సమాచారం ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో తిరువూరు ఆర్డీవో మాధవి, ఏసీపీ మురళీమోహన్ వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

కలెక్టర్, సీపీ సరిహద్దు చెక్‌పోస్టు తనిఖీ

విశాలాంధ్ర-నందిగామ రూరల్ : నందిగామ నియోజకవర్గ పరిధిలోనీ పలు చెక్పోస్టులను కలెక్టర్ ఢిల్లీరావు, సిపి కాంతి రానా టాటా శనివారం సాయంత్రం పరిశీలించారు. ఎన్నికలవేళ ప్రతి ఒక్కరు అప్రమత్తంగా ఉండాలని చెక్‌పోస్టుల వద్ద ముమ్మర తనిఖీలు నిర్వహించాలని సిబ్బందిని ఆదేశించారు. నందిగామ మండల పరిధిలోని జొన్నలగడ్డ చెక్ పోస్ట్ వద్ద తనిఖీలు నిర్వహించే ప్రక్రియను పరిశీలించారు. ఏ స్థాయిలో ఎటువంటి వారిని కూడా ఉపేక్షించ వద్దని ప్రతి ఒక్కరిని క్షుణ్ణంగా పరిశీలించాలని సిబ్బందిని ఆదేశించారు. జిల్లావ్యాప్తంగా 13 చెక్పోస్టులు ఏర్పాటు చేసినట్లు, మొత్తం రూ.4 కోట్ల నగదు సీజ్ చేసినట్లు తెలిపారు. తెలంగాణ సరిహద్దు ప్రాంతాల్లో ఉన్న చెక్ పోస్ట్‌ల్లో మద్యం తరలింపుపై దృష్టి పెట్టినట్లు తెలిపారు. తనిఖీల్లో సిఐ హనీఫ్, ట్రాఫిక్ ఎస్ఐ సిబ్బంది పాల్గొన్నారు.

చెక్‌పోస్టుల వద్ద తనిఖీలు చేయాలి

తిరువూరులోని ఆంధ్ర తెలంగాణ అంతర్జాతీయ చెక్ పోస్ట్ ను కలెక్టర్ ఎస్.ఢిల్లీరావు, పోలీస్ కమిషనర్ కాంతిరాణా టాటా శనివారం పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఇబ్రహీంపట్నంలోని నోవా నిమ్రా మెడికల్ అండ్ ఇంజనీరింగ్ కళాశాలల్లో జిల్లాలోని ఏడు నియోజకవర్గాల ఓట్ల లెక్కింపు ప్రక్రియ నిర్వహిస్తారని, తిరువూరు ఎన్నికల సామాగ్రి, ఈవీఎం భద్రపరిచేందుకు స్ట్రాంగ్ రూమ్ ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలిపారు. ప్రజలు సి.విజిల్ యాప్ ద్వారా సమస్యలు ఫిర్యాదుచేస్తే గంటలో సంబంధిత అధికారులు పరిష్కారం చూపుతారు అన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో కే మాధవి, ఏసిపి మురళీ మోహన్, సీఐ అబ్దుల్ నబీ, కమిషనర్ లోవరాజు, తహసిల్దార్ ప్రకాష్ బాబు పాల్గొన్నారు.

భగత్‌సింగ్ స్ఫూర్తితో సమస్యలపై పోరాటం

విశాలాంధ్ర-మైలవరం: పాత్రికేయం కుటుంబీకులుగా,దేశ స్వాతంత్ర్య పోరాట యోధులుగా చరిత్ర పుటల్లో స్థానం పొంది సమాజంలో ప్రస్తుత జర్నలిస్ట్ లకు స్ఫూర్తి ప్రదాతగా నిలిచిన భగత్ సింగ్ వర్ధంతి సంధర్భంగా ఐజేయూ మరియు ఏపీయూడబ్ల్యూజే పిలుపు మేరకు జర్నలిస్టుల దేశవ్యాప్త కోరికల దినం కార్యక్రమాన్ని నిర్వహించింది ఆంధ్రప్రదేశ్ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్స్ మైలవరం శాఖ. ఈ కార్యక్రమంలో భాగంగా జర్నలిస్టుల సమస్యలను పరిష్కరించాలని పలు డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని మైలవరం తహశీల్దార్ కార్యాలయం లో తహశీల్దార్ రాజేశ్వరరావు కి అందజేశారు.తన ద్వారా జర్నలిస్టుల డిమాండ్లను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తానని హామీ ఇచ్చారు తహశీల్దార్. అనంతరం తహశీల్దార్ కార్యాలయం వద్ద జర్నలిస్ట్ మిత్రులు తమ సమస్యలను పరిష్కరించాలంటూ నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్స్ రాష్ట్ర కమిటీ సభ్యులు, ఎన్టీఆర్ జిల్లా కన్వీనర్ యు.వెంకట్రావు, ఉమ్మడి కృష్ణాజిల్లా ఎలక్ట్రానిక్ మీడియా ఉపాధ్యక్షులు చండీనాగప్రసాద్,కార్యవర్గ సభ్యులు పగడాల శ్రీనివాస్, సీనియర్ పాత్రికేయులు, ఏపీయూడబ్ల్యూజే సభ్యులు మైలవరం టైమ్స్ ఎడిటర్ మన్నే సాంబశివరావు, షేక్ జబ్బార్, బుద్దారపు వెంకట్రావు, వైవీ కృష్ణ ప్రసాద్,రాజారెడ్డి, యర్రంశెట్టి రామకృష్ణ, వైడీపీ రెడ్డి, కె.నరేష్, వంకా సాంబశివరావు,కోయ శివరామకృష్ణ, కేవీస్వీడీ ప్రసాద్, షేక్ సమీర్, ఎన్.శ్రీనివాస్,వై.నరేష్, కె.బాబు తదితరులు పాల్గొన్నారు.

తిరువూరులో...

తిరువూరు ఎంఎస్ఆర్ ఫంక్షన్ హాల్‌లో భగతసింగ్ వర్థంతి సందర్భంగా ఏపీయూడబ్ల్యూజే ఆధ్వర్యంలో తిరువూరు నియోజకవర్గ ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా మిత్రుల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఏపీయూడబ్ల్యూజే మీడియా నాయకులు మాట్లాడుతూ తిరువూరు నియోజకవర్గ రాజకీయ నాయకులకు మీడియా ప్రధాన సమస్యగా ఉందని, రానున్న రోజుల్లో తిరువూరు నియోజకవర్గ పరిధిలో కనీసం మీడియా వారికి గౌరవం దక్కేనా అని పలువురు ప్రశించారు. రానున్న ఎన్నికలు నేపథ్యంలో విలేకరులపై ఎటువంటి దాడులు జరగకుండా చర్యలు చేపట్టాలని ఆర్డీవో కె మాధవి కి వినతిపత్రం అందజేశారు.

ఎంసీఎంసీ, సోషల్ మీడియా విభాగాలు తనిఖీ చేసిన కలెక్టర్

విశాలాంధ్ర-విజయవాడ (కృష్ణలంక) : ఎన్నికలను నిష్పక్షపాతంగా, పారదర్శకంగా, జవాబుదారి తనంతో నిర్వహించే క్షమంలో తీసుకుంటున్న చర్యల్లో భాగంగా స్థానిక జిల్లా కలెక్టర్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన వివిధ విభాగాలను కలెక్టర్ శనివారం సందర్శించారు. ఈ సందర్భంగా జిల్లా స్థాయి మీడియా సర్టిఫికేషన్ అండ్ మానిటరింగ్ కమిటీ సోషల్ మీడియా సెల్, గ్రీవెన్సుల పరిష్కార కమిటీ తదితర విభాగాల అధికారులు, సిబ్బందితో మాట్లాడారు. నియమ నిబంధనలపై పూర్తి స్థాయిలో అవగాహనతో అప్రమత్తతతో, నిబద్ధతతో పని చేయటం ద్వారా ఎన్నికలను విజయవంతం చేయటంలో కీలక భాగస్వాములు కావొచ్చని పేర్కొన్నారు. అధికారులు, సిబ్బంది సమన్వయంతో పని చేయటం ద్వారా మంచి ఫలితాలు సాధించవచ్చని తెలిపారు.

కొండబాబుకు సన్మానం

విశాలాంధ్ర-విజయవాడ (వన్‌టౌన్): కాకినాడ సిటీ టీడీపీ అభ్యర్థిగా ఎంపికైన వనమాడి వేంకటేశ్వరరావు(కొండబాబు)ను విజయవాడ హనుమంతరాయ చేపల మార్కెట్ అసోసియేషన్ నాయకులు శనివారం ఘనంగా సన్మానించారు. విజయవాడలోని ఓ హెూటల్లో జరిగిన కార్యక్రమంలో కొండబాబును అసోసియేషన్ నేతలు అభినందించి శాలువాతో సన్మానించారు. రానున్న ఎన్నికలలో కొండబాబు భారీ మెజారిటీతో గెలుపొందాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ది విజయవాడ డ్రైఫిష్ మార్చంట్ అసోసియేషన్ గౌరవ అధ్యక్షుడు సయ్యద్ రషీద్, ప్రెసిడెంట్ సయ్యద్ గఫార్, కోశాధికారి సయ్యద్ సలీం, యూనియన్ సభ్యులు పాల్గొన్నారు.

జర్నలిస్టుల సమస్యలు పరిష్కరించాలి

విశాలాంధ్ర-విజయవాడ (గాంధీనగర్) : కేంద్రంలో రాష్ట్రంలో ఏ ప్రభుత్వం అధికారంలోకి వచ్చినా జర్నలిస్టు ల సమస్యలను ప్రాధాన్యత ప్రాతిపదికన పరిష్కరించాలని ఆంధ్రప్రదేశ్ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్స్ (ఏపీయూడబ్ల్యూ.జే)ప్రధాన కార్యదర్శి చందు జనార్దన్ విజ్ఞప్తి చేశారు. యువకిశోరం షాహిద్ భగత్ సింగ్ అమరత్వం పొందిన రోజును జర్నలిస్ట్ ల కోర్కెల దినంగా పాటించాలని ఇండియన్ జర్నలిస్ట్స్ యూనియన్ (ఐజేయు) పిలుపు మేరకు శనివారం రాష్ట్ర వ్యాప్తంగా జర్నలిస్టుల కోర్కెల దినం నిర్వహించారు. విజయవాడ ప్రెస్ క్లబ్ ఎదుట జర్నలిస్టులు అధిక సంఖ్యలో పాల్గొని వారి కోర్కెలను ను అమలు చేయాలని నినదించారు. ఈ సందర్భంగా చందు జనార్దన్ మాట్లాడుతూ శనివారం ఏ.పీ.యూ.డబ్ల్యూ.జే ఆధ్వర్యంలో అన్ని జిల్లా కేంద్రాలు, నియోజకవర్గ కేంద్రాల్లో శాసనసభ్యులకు వివిధ రాజకీయ పార్టీలు తరపున ఎమ్మెల్యేలుగా పోటీ చేస్తున్న అభ్యర్థులకు వినతి పత్రాలు అందజేసినట్లు తెలిపారు. విజయవాడలో జిల్లా రెవెన్యూ అధికారి (డిఆర్‌వో)శ్రీ.వి.శ్రీనివాసరావుకు జనార్దన్ నాయకత్వంలో జర్నలిస్టుల బృందం వినతిపత్రం సమర్పించారు, వినతి పత్రం సమర్పించిన వారిలో ఏపీయూడబ్ల్యూజే ఉపాధ్యక్షులు కంచెల జయరాజ్ , ఐజేయు కౌన్సిల్ సభ్యులు ఎస్.కే బాబు, ఏపీయూడబ్ల్యూజే విజయవాడ యూనిట్ అధ్యక్షులు చావా రవి, విజయవాడ ప్రెస్ క్లబ్ కార్యదర్శి దాసరి నాగరాజు, పి.సురేంద్ర కుమార్ తదితరులు వున్నారు.ప్రెస్‌క్లబ్ లో ఏర్పాటు చేసిన భగత్ సింగ్ చిత్రపటానికి చందు జనార్ధన్ పూలమాల వేసి నివాళులర్పించారు.అనంతరం ప్రెస్‌క్లబ్ ఎదుట జరిగిన కార్యక్రమంలో పైన పేర్కొన్న ఏపీయూడబ్ల్యూజే నాయకులతో పాటు సామ్నా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సిహెచ్.రమణారెడ్డి, ఏపీయూడబ్ల్యూజే కౌన్సిల్ సభ్యులు దారం వెంకటేశ్వరరావు, జి.రామారావు, ఎం.మురళీకృష్ణ, ఎస్.సాంబశివరావు, పి.రత్నాకర్ రావు,సయ్యద్ హుస్సేన్ ,జీవన్ కుమార్,టీ.వీ ప్రసాద్,ఎం.వి సుబ్బారావు, శ్రీనివాస్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

మెడికల్ షాప్ తనిఖీలు

విశాలాంధ్ర-వత్సవాయి : మండలంలోని లింగాలలో శ్రీను మెడికల్ అండ్ ఫ్యాన్సీ షాప్ నందు ఏరియా డ్రగ్ ఇన్‌స్పెక్టర్ కె సురేష్ కుమార్ మరియు పి మల్లికార్జునరావు ఆధ్వర్యంలో తనిఖీలు నిర్వహించారు ఫ్యాన్సీ షాపులో అనేక రకమైన మందులను స్వాధీనం చేసుకున్నారు ఎంబిబిఎస్ డాక్టర్ల వద్దన ఉండవలసిన కొన్ని ముఖ్యమైన మందులు కూడా ఈ షాప్ లో దొరకటం విశేషం మెడికల్ రిప్రెసెంటేటర్ నుండి కొనుగోలు చేసి ఒక ఫ్యాన్సీ షాపు నందు భారీ స్థాయిలో మందులను నిల్వ ఉంచుతున్నారని సమాచారం అందుకున్న అధికారులు నమూనాలను సేకరించి భారి స్థాయిలో మందులను స్వాధీనం చేసుకోని దుకాణం దారునిపై సంబంధిత కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లుగా అధికారులు తెలిపారు.

మహీంద్ర ఎక్సూవీ 400 ఎలక్ట్రిక్ కార్ లాంచింగ్

విశాలాంధ్ర-విజయవాడ: ప్రసాదంపాడులోని మహీంద్రా షోరూంలో సరిక్రొత్త ఎక్సూవి 400 ఎలక్ట్రిక్ కారు లాంచింగ్ కార్యక్రమం ఘనంగా జరిగింది. మహీంద్ర విజయవాడ డీలర్ ఆటోమోటివ్ మాన్యుఫాక్చరర్స్ సీఈఓ సంతోష్ కుమార్ శనివారం ఈ కారును లాంచ్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ సరిక్రొత్త ఎలక్ట్రిక్ కారు మరింత పవర్‌తో, ఎక్కువ బ్యాటరీ కెపాసిటీతో మార్కెట్లో ఉన్న ఎలక్ట్రిక్ కార్లన్నిటికన్నా తక్కువ ధరలో లభిస్తుందన్నారు. వినియోగదారుల సౌకర్యార్థం డెమో కార్లు షోరూంలో అందుబాటులో ఉంచామన్నారు. మార్చ్ 31లోగా కారు బుక్ చేసుకున్నవారికి ప్రత్యేక ధర, మరిన్ని బహుమతులు ఉచితంగా అందిస్తున్నామన్నారు.

PASSPORT LOST

I, Borra Rakesh Kumar,
S/o. Borra Srirama Murthy, # 10-62, Tulasi Nagar Beside Nextgen School, Kanuru, Vijayawada-520007.I Lost My Pass Port Bearing No.P/IND/U9668848 while House Shifting in #59A-21/7-13, 2nd Floor, RR Gardens Land Mark, Pantakalava Road, Jessi Milk Daily, Kanka Durga Colony, Patamata, Autonagar, Vijayawada.
Finders please contact :
✆ 8341186873

డాక్యుమెంట్స్ పోయినవి

విజయవాడ, గుణదల, ఎన్టీఆర్ జిల్లా కాపురస్తులు శ్రీ రాయపూడి నాగరాజు, తండ్రి బ్రహ్మంకు సంబంధించిన స్థలం ఒరిజినల్ మంగళగిరి సబ్ రిజిస్ట్రార్ నందు డాక్యుమెంట్స్ నెం. 4268/2021, 2వ కాపీ అయిన గుణదలలోని ది.14-03-2024న మా ఇంటి వద్ద నుండి దగ్గరలో ఉన్న జిరాక్స్ తీయించుటకు బైకుపై వెళ్ళుచుండగా మార్గ మధ్యలో ఒరిజినల్ డాక్యుమెంట్స్ ఉన్న కవరు పోయినది. ఎవరికైనా దొరికినచో ఈ సెల్ 90525 04690 నెంబరుకు తెలుపగలరు. తెలియజేసిన వారికి తగిన పారితోషికం అందజేయబడును.

డాక్యుమెంట్స్ పోయినవి

విజయవాడ, కృష్ణలంక, ఎన్టీఆర్ జిల్లా వాస్తవ్యులు శ్రీ పంద్రాజు నాగదుర్గారావు, తండ్రి లక్ష్మణరావుకు సంబంధించిన ఒరిజినల్ ఇంటి డాక్యుమెంట్స్ నెం. 3514/1983కు సంబంధించిన ది.13-03-2024న మా ఇంటి వద్ద నుండి దగ్గరలో ఉన్న జిరాక్స్ తీయించుటకు బైకుపై వెళ్ళుచుండగా మార్గ మధ్యలో ఒరిజినల్ డాక్యుమెంట్స్ ఉన్న కవరు పోయినది. ఎవరికైనా దొరికినచో ఈ క్రింది అడ్రస్సుకు తెలుపగలరు.

పంద్రాజు నాగదుర్గారావు, తండ్రి లక్ష్మణరావు
డోర్.నెం. 61-7/1-1/2, బాలాజీనగర్
కృష్ణలంక, విజయవాడ
సెల్ : 91334 42323

బహిరంగ ప్రకటన

నా క్లయింటు, కృష్ణాజిల్లా, విజయవాడ గ్రామ కాపురస్తురాలు, సనత్‌నగర్, రామాలయం వీధి నందు గల బిల్డింగ్ డోర్ నెం. 16-179 నివాసిని అయిన **కొండూరి సుబ్బరాజు (లేటు) గారి భార్య శ్రీమతి కొండూరి పద్మావతి** వారి సంజాయిషీ పొంది ఇందు మూలముగా యావన్మందికి తెలిజేయునది ఏమనగా...
నాక్లయింటు పై బిల్డింగ్ డో.నెం. 16-179 నందు తన సహోదరి నాదెళ్ల ఐసవకుమారితో పాటు తన వాటాలో నివసిస్తున్నది. పై డోరు నెంబర్ గల బిల్డింగ్ నాక్లయింట్ తల్లిగారైన తుంగల (లేటు) అన్నపూర్ణమ్మగారి స్వార్జితము. నా క్లయింట్ సహోదరి నాదెళ్ల ఐసవకుమారి శ్రీ 6వ సీనియర్ సివిల్ జడ్జి, విజయవాడ వారి కోర్టులో సదరు బిల్డింగ్ స్థిరాస్తిని వాటాలుగా పంపకం చేయమని నాక్లయింటు మీద, వారి సహోదరుడు తుంగల పెదకొండలరావు మీద ఓ.ఎస్.నెం. 142/2018 దావా దాఖలు చేయగా, ది.28-02-2024వ తేదీన సదరు దావాలో నాక్లయింటు సహోదరి నాదెళ్ల ఐసవకుమారి హాజరు అయ్యింది. నాక్లయింటు కూడా సదరు తేదీన పైన తెలుపబడిన కోర్టుకు ఈ దిగువ తెలుపబడిన ఒరిజినల్ రశీదులు, ఆధార్ కార్డులు, సెల్‌ఫోన్‌తో హాజరుకాగా ఆమె సోదరుడు **తుంగల పెదకొండలరావు,** అతనితో పాటు కోర్టుకు హాజరయిన **తుర్లపాటి సునీల్, పరిశె సాంబశివ రావు, కోట పిచ్చయ్యలు** దొంగతనంగా ఎత్తుకు పోయినారు. నాక్లయింట్ అదేరోజున సూర్యారావుపేట పోలీస్‌స్టేషన్లో ఫిర్యాదు చేసినది. కావున యావన్మందికి తెలియచేయునది ఏమనగా ఒకవేళ వాటిని ఉపయోగించి ఎవరైనా, ఏదైనా చట్టవ్యతిరేక కార్యకలాపాలు/ తప్పుడు రిజిస్ట్రేషన్ చేసిన యెడల నాక్లయింట్, తన సహోదరికి చెందవలసిన వాటాలను ఏవిధంగా బైండ్ చేయజాలవని మరియు తీసుకొను సివిల్ క్రిమినల్ చర్యలకు బాధ్యులగుదురని ఇందుమూలంగా తెలియజేయడమైనది.
ఒరిజినల్ కాగితముల వివరాలు : 1. డో.నెం. 16-179కి 2016 నుండి 2021 వరకు కానూరు పంచాయితీ వారికి చెల్లించిన ఒరిజినల్ రశీదులు, సీరియల్ నెంబర్స్ 469077, 2641, 56647, 39321, 167498, మరియు 64068 (తుంగల పెదకొండలరావు పేరున రద్దుచేసిన), సీటీ కుళాయి బిల్లులు 6728, 64915, 21555, 75002, 64608, మరియు వైఎస్ఆర్ మున్సిపాలిటీ తాడిగడప వారికి చెల్లించిన రశీదులు 4/2022-23/1385, ఎస్.ఎస్.నెం. 1192/003362, 11/2023-24, 30770, 4/2022-23/1605, బిల్ నెం.1/119200026601, 04/2023- 24/10761, 9/2023-24, 28217, బిల్ నెం. 1/11920068177, 1/ 1192000661 మరియు డి.పి.ఓ. విజయవాడ ప్రొసీడింగ్స్ మెమో ఆర్.ఓ.సి. నెం.689/2018 మరియు ఇ.మెమో 572306/డిపిఆర్ & ఆర్.డి. /2018, ది. 9-8-2018 మరియు తుంగల అన్నపూర్ణమ్మ ఆధార్ కార్డ్ నెం. 88487647 5080, తుంగల వెంకటేశ్వరరావు గారి ఆధార్ కార్డ్ నెం. 38098796 3967, మొబైల్ ఫోన్ సిమ్ నెం. 9059925027.

యం.వేణుగోపాల్, అడ్వకేట్
బెజవాడ బార్ అసోసియేషన్, విజయవాడ,
ఎన్.టి.ఆర్.జిల్లా, సెల్ : 83310 44914
విజయవాడ, తేది.23-03-2024

పెన్షన్ ఉత్పత్తిలో పెట్టుబడి పెట్టడానికి ఇదే సరైన సమయం

విశాలాంధ్ర-విజయవాడ (వన్‌టౌన్): భారతదేశంలో వడ్డీ రేట్లు ప్రస్తుత స్థాయిల నుండి రాబోయే కొద్ది నెలల్లో తగ్గుతాయని పలువురు మార్కెట్ నిపుణులు అభిప్రాయపడుతున్నారు. కస్టమర్‌లకు ప్రస్తుత 7 శాతం వడ్డీ రేటు, యాన్యుటీ ప్రొడక్ట్‌లో తమ పెట్టుబడిని లాక్-ఇన్ చేసుకునే అవకాశాన్ని కల్పిస్తోంది. కాబట్టి ఇప్పుడు యాన్యుటీ ప్రోడక్ట్‌లో ఇన్వెస్ట్ చేయడం కస్టమర్‌లకు ఎలా ప్రయోజనం చేకూరుస్తుంది? ఐసిఐసిఐ ప్రు గ్యారెంటీడ్ పెన్షన్ ప్లాన్ ఫ్లెక్సీ యాన్యుటీ ఉత్పత్తులలో ప్రత్యేకంగా నిలుస్తుంది. ఇది క్రమబద్ధమైన పెట్టుబడులు చేయడం ద్వారా రిటైర్‌మెంట్ ఫండ్‌ను నిర్మించడంలో వినియోగదారులకు సహాయపడుతుంది. ఇది పదవీ విరమణ తర్వాత ఖచ్చితంగా, స్థిరమైన ఆదాయాన్ని నిర్ధారిస్తుంది. వడ్డీ రేట్లు తగ్గుతాయని అంచనా వేయబడిన తరుణంలో మార్కెట్‌లో ఇది ప్రత్యేకంగా ప్రయోజనకరంగా ఉంటుంది. అదనంగా, ఈ ప్లాన్ యొక్క వేరియంట్ ఒక ప్రత్యేకమైన ఫీచర్‌ను అందిస్తుంది. ఇది చెల్లించిన అన్ని ప్రీమియంలకు 100 శాతం వాపసును అందిస్తుంది. ఇది జీవిత బీమా పరిశ్రమ యొక్క మొదటి ఉత్పత్తిగా నిలిచింది.

పోలింగ్ కేంద్రాలను పరిశీలించిన తహశీల్దార్

విశాలాంధ్ర-గుడ్లవల్లేరు: మండలంలోని వడ్లమన్నాడ, డోకిపర్రు గ్రామాలలోని పోలింగ్ కేంద్రాలను గుడ్లవల్లేరు నూతన తహశీల్దార్ ఎం.సునీల్ కుమార్ శనివారం పరిశీలించారు. సాధారణ అసెంబ్లీ ఎన్నికలు సమీపిస్తున్న నేపథ్యంలో మండలంలోని వడ్లమన్నాడ గ్రామంలోని మూడు పోలింగ్ కేంద్రాలను, డోకిపర్రు గ్రామంలోని ఐదు పోలింగ్ కేంద్రాలను తహశీల్దార్ పరిశీలించారు. ఈ పోలింగ్ కేంద్రాలను సందర్శించి అక్కడి వసతులను అడిగి తెలుసుకున్నారు. అలాగే పోలింగ్ కేంద్రాల్లో మంచినీరు, విద్యుత్తు, మూత్రశాలలు, మరుగుదొడ్లు వంటి మౌలిక సదుపాయాలు ఉండేలా చర్యలు తీసుకోవాలన్నారు. ఒకటి కన్నా ఎక్కువ పోలింగ్ కేంద్రాలు ఉన్నచోట ఇబ్బందులు తలెత్తకుండా అవసరమైన ఏర్పాట్లు చేసుకోవాలని చెప్పారు. అన్ని పోలింగ్ కేంద్రాలపై ఓటర్ల అవగాహన కోసం సంబంధిత నినాదాలు రాయించాలన్నారు. కార్యక్రమంలో గుడ్లవల్లేరు డిప్యూటీ తహశీల్దార్ కనకదుర్గమ్మ, రెవెన్యూ ఇన్స్పెక్టర్ షకీలా బేగం, సంభందిత గ్రామ రెవెన్యూ అధికారులు పాల్గొన్నారు.

దళిత విద్యార్థి పై టీచర్ దాడికి ఖండన

విశాలాంధ్ర-గుడ్లవల్లేరు: 2024 మార్చి 20న బాపట్ల ఇంజనీరింగ్ కళాశాల లో డిప్లొమా చదువుతున్న దళిత విద్యార్థి బొనిగల నవదీప్ పై విచక్షణారహితంగా కర్రలతో కొట్టి తీవ్రంగా గాయపరచి, మీ కులం వాళ్ళకు చదువెందుకురా? అంటూ శారీరకంగా, మానసికంగా హింసించి, దళితుల ఆత్మగౌరవాన్ని దెబ్బతీసిన డ్రాయింగ్ టీచర్ కొత్తమాసు బాలాజీ, మరియు బాపట్ల ఇంజనీరింగ్ కళాశాల చర్యలను గుడ్లవల్లేరు మండల దళిత ఐక్య వేదిక మరియు అంబేద్కర్ ఇండియా మిషన్ తీవ్రంగా ఖండించింది.నిందితుడు కొత్తమాసు బాలాజీని వెంటనే అరెస్టుచేసి,కఠినంగా శిక్షించాలని,బాపట్ల ఇంజనీరింగ్ కళాశాల పైనా కఠిన చర్యలు చేపట్టాలని డిమాండ్ చేస్తూ,బాధితుడు బొనిగల నవదీప్ కు వైద్య సహాయం,రక్షణ కల్పించాలని దళిత ఐక్య వేదిక మరియు అంబేద్కర్ ఇండియా మిషన్ గుడ్లవల్లేరు మండల నాయకులు పెయ్యల సురేష్ బాబు, భేతాళ దేవ సహాయం, బోలపాటి రవీంద్ర, గురజ రాంబాబు, కంచర్ల ప్రకాష్,జంగం సుధాకిరణ్, మద్దాల జోజి, చేబత్తిన నాని, పులి ప్రశాంత్, జక్కుల నాగరాజు, పాగోలు ఏడుకొండలు, వనాబత్తిన శ్రీనివాస్, బొల్లవరపు రాజేంద్ర, , నిమ్మగడ్డ సాగర్,, బాయిరెడ్డి శేఖర్, గొడ్ల అభిషేకం, గోగులమూడి చిట్టిబాబు, పాగోలు అనిల్, గోత్రు నాగబాబు, మేకల అనిల్, బొడ్డు ఏసుపాదం, చింతా రాజేష్, కొనాల ప్రసాద్, గొర్రెముచ్చు రమణ, గుమ్మడి నాగరాజు, పాగోలు హరీష్, కాకి నాగు, బోలపాటి సువిశేశ్వరావు తదితరులు గుడ్లవల్లేరు మండల తహశీల్దార్ సునీల్ కుమార్ కు వినతి పత్రం అందజేశారు.

విద్యార్థులు ఉన్నత లక్ష్యాలను చేరుకోవాలి

హై కోర్టు జడ్జి జస్టిస్ గన్నమ నేని రామకృష్ణ ప్రసాద్

ఘనంగా బ్లూమింగ్ డేల్ ఇంటర్నేషనల్ స్కూల్ ఫౌండర్స్ డే వేడుకలు

విశాలాంధ్ర-విజయవాడ ఎడ్యుకేషన్ : విద్యార్థులు విద్యతో పాటు అన్ని రంగాలపై ఆసక్తి పెంచుకొని ఆల్ రౌండర్ గా ఎదగాలని హై కోర్టు జడ్జి జస్టిస్ గన్నమనేని రామ కృష్ణ ప్రసాద్ అన్నారు. గంగూరు లోని హిబ్లూ మింగ్ డేల్ ఇంటర్నేషనల్ స్కూల్ ఫౌండర్స్ డే వేడుకలు శనివారం స్కూల్ ఆవరణలో జరిగాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న హై కోర్టు జడ్జి జస్టిస్ గన్నమనేని రామ కృష్ణ ప్రసాద్ మాట్లాడుతూ విద్యార్థులు ఉన్నత లక్ష్యం ఏర్పాటు చేసుకొని దానికి అనుగుణంగా ముందుకు వెళ్ళాలని అన్నారు. నేటి పోటీ ప్రపంచంలో విద్యా రంగంలో ఎన్నో మార్పులు వస్తున్నాయని వాటికి అనుగుణంగా విద్యార్థులు స్కిల్స్ పెంచుకోవాలని అన్నారు. బ్లూ మింగ్ డేల్ స్కూల్ నందు చక్కటి వసతులు, మంచి క్వాలిఫైడ్ విద్యని అందిస్తున్నారని ఈ సందర్భంగా స్కూల్ యాజమాన్యాన్ని అభినందించారు. అలాగే ప్రతి ఒక్కరూ క్రమశిక్షణతో పాటు, తల్లితండ్రుల ను, ఉపాధ్యాయులను గౌరవించాలని అన్నారు. నలంద ఎడ్యుకేషనల్ ఇన్స్టిట్యూట్ ఛైర్మన్ విజయ బాబు అట్లూరి మాట్లాడుతూ విద్యార్థులకు చక్కటి విలువలతో కూడిన విద్యను అందించాలనే ఉద్దేశంతో ఐ బి కరిక్యులంతో విద్యను అందిస్తున్నామని అన్నారు. విద్యా రంగంలో వస్తున్న మార్పులకు అనుగుణంగా ఎప్పటికపుడు మార్పులు చేస్తూ విద్యను అందిస్తున్నామని అన్నారు. విద్యతో పాటు ఆల్ రౌండ్ నైపుణ్యం అందించాలనే ఉద్దేశంతో చక్కటి కమ్యూనికేషన్ స్కిల్స్, స్పోర్ట్స్, పలు సేవా కార్యక్రమాలను నిర్వహిస్తున్నామని చెప్పారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ హర్ సిమ్రాన్ కౌర్, పలువురు ఉపాధ్యాయులు, తల్లి దండ్రులు పాల్గొన్నారు.

ప్రతి నియోజకవర్గానికి ప్రభుత్వ వైద్యశాల

విశాలాంధ్ర-అవనిగడ్డ : ప్రతి నియోజకవర్గంలో ఒక వైద్యశాలను ఏర్పాటు చేయడమే తన యొక్క ధ్యేయం అని మచిలీపట్నం పార్లమెంట్ నియోజకవర్గ అభ్యర్థి డాక్టర్ సింహాద్రి చంద్రశేఖర్ అన్నారు. శనివారం తన స్వగృహంలో అవనిగడ్డ మీడియాతో ఇష్టాగోష్టి నిర్వహించారు. జరగనున్న ఎన్నికల్లో తాను విజయం సాధించినట్లయితే నియోజకవర్గాల వారిగా అభివృద్ధి నిమిత్తం కార్యాచరణ ప్రణాళిక రూపొందిస్తానన్నారు. ప్రతి జిల్లా కేంద్రంలో వైద్య కళాశాల ఏర్పాటు చేయాలనే సూచనల మేరకు బందరులో కళాశాల ఏర్పాటు చేశారని అందుకు పేర్ని నాని కృషి ఎందో ఉందన్నారు. నియోజకవర్గ స్థాయిలో క్యాన్సర్ వైద్యశాల ఏర్పాటుకు కృషి చేస్తానన్నారు. అవినీతి ముద్రపడిన పార్టీలో ప్రవేశించడం ఏమిటి అని విలేకరులు ప్రశ్నించగా, అవినీతి లేని పార్టీ ఏదో చెప్పండి అని చంద్రశేఖర్ ఎదురు ప్రశ్నించారు. అలాగే సంపూర్ణ మధ్యం నిషేదం అవసరం అని ప్రజల్లో చైతన్యం వస్తే నిషేదం అమలు చేయవచ్చన్నారు. ఉదాహరణకు అవనిగడ్డ నియోజకవర్గంలోని మోపిదేవి మండలం అన్నవరం గ్రామాన్ని ఆదర్శంగా తీసుకుంటే అన్ని గ్రామాల్లో నిషేదం సాధ్యపడుతుందన్నారు. ఎన్నికల సహకారంతో అన్నీ వర్గాలను, అందరి శాసనసభ్యులను కలుపుకుపోవడం ద్వారా విజయం సాధించగలను అనే ధీమాను సింహాద్రి వ్యక్తం చేశారు. ఇప్పటి వరకు సంక్షేమానికి ప్రాధాన్యం ఇచ్చిన ప్రభుత్వం ఇకపై ఉచిత విద్య, వైద్యాలపై దృష్టి సారించగలదని అభిప్రాయాన్ని వెల్లబుచ్చారు. మచిలీపట్నం నియోజకవర్గంలో అత్యంత సముద్ర నదీ తీర ప్రాంతాలు, మారుమూల గ్రామాలు ఎక్కువగా ఉన్నాయన్నారు. ఇక్కడ పేదలకు అత్యవసరమైన వైద్య సేవలు మెరుగైన వైద్య సేవల కోసం దూర ప్రాంతాలకు వెళ్ళకుండా మచిలీపట్నంలోని మెడికల్ కళాశాలలో అన్ని వైద్య సదుపాయాలు కల్పిస్తామన్నారు. పేదలకు సరైన విద్య, వైద్య అవకాశాలు కల్పించడం జీవన ప్రమాణాలు పెంచడం, మాతశిశు మరణాలు తగ్గించడం, గర్భస్తశిశు మరణాలు తగ్గడం, పౌష్టికాహార లోపాన్ని అధిగమించడమే నిజమైన అభివృద్ధికి సరైన కొలమానాలని డాక్టర్ తెలిపారు. రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి అమలు చేస్తున్న అద్భుతమైన సంక్షేమ పథకాల ద్వారా నిరుపేద, మధ్యతరగతి కుటుంబాల వారు ఆర్థికంగా పరిపుష్టి సాధించారన్నారు. అభివృద్ధి అంటే ఎంతైన భవనాలు కాదని, పేదల జీవితాల్లో మార్పు రావడమే నిజమైన అభివృద్ధి ని డాక్టర్ చంద్రశేఖర్ అన్నారు. ఈ కార్యక్రమంలో యువ నాయకుడు చంద్రశేఖర్ తనయుడు సింహాద్రి రామ్‌చరణ్ తదితరులు పాల్గొన్నారు.

నేటి నుంచి అద్దంకి నాంచారమ్మ ఉత్సవాలు

విశాలాంధ్ర-మోపిదేవి : మండల పరిధిలోని పెద్దప్రోలు గ్రామంలో వేంచేసియున్న శ్రీ అద్దంకి నాంచారమ్మ అమ్మవారి జాతర మహోత్సవాలు ఈనెల 25వ తేదీన నిర్వహించనున్నట్లు ఆలయ నిర్వాహకులు కూరపాటి కోటేశ్వరరావు తెలిపారు. ఉత్సవాల్లో భాగంగా తెల్లవారుజాము నుంచి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించినట్లు చెప్పారు. ఈ సందర్భంగా పలు సంస్కృతిక కార్యక్రమంలు నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. అమ్మవారి జాతరకు వేలాదిగా భక్తులు తరలి రానున్న నేపథ్యంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీసులు ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. మొక్కుబడులు తీర్చుకునేందుకు వచ్చే భక్తులకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా బారికేడ్లు ఏర్పాటు చేయడంతోపాటు ఇతర ప్రత్యేక సౌకర్యాలు ఏర్పాటు చేసినట్లు నిర్వాహకులు కూరపాటి కోటేశ్వరరావు తెలిపారు. భక్తులు అధిక సంఖ్యలో తరలివచ్చి మొక్కుబడులు తీర్చుకుని తీర్థ ప్రసాదాలు స్వీకరించి అమ్మవారి కృపకు పాత్రులు కాగలరని కోటేశ్వరరావు కోరారు.

ఇప్పటివరకు 400కు పైగా వివాహాలు:

ప్రముఖ వ్యాపారవేత్త కూరపాటి కోటేశ్వరరావు 1999లో ఆలయ నిర్వహణ బాధ్యతలు చేపట్టినప్పటి నుంచి ఆలయాన్ని, ఆలయంలో జరిగే పూజా కార్యక్రమాల విశృతిని క్రమక్రమంగా అభివృద్ధి పరుచుకుంటూ వచ్చారు. గత ఎనిమిది సంవత్సరాల నుంచి అమ్మవారి ఆలయంలో వివాహాలు చేసుకునే జంటలకు బంగారు తాళిబొట్టు, వెండి మెట్లు, నూతన వస్త్రాలు, పూలు దండలు ఇంకా వివాహానికి అవసరమయ్యే ఇతర వస్తు సామాగ్రి ఉచితంగా అందజేస్తున్నారు. ఇప్పటివరకు 400 జంటలకు ఆలయంలో వివాహాలు జరిగినట్లు కోటేశ్వరరావు తెలిపారు. ఇక్కడ వివాహాలు జరుపుకున్న దంపతులకు కోరిన వారికి కొంగుబంగారంగా వరాలు ఇచ్చే అమ్మవారి ఆశీర్వాదం వల్ల దాదాపుగా అందరికీ సంతాన యోగము, వ్యాపార అభివృద్ధి, ఆర్థిక పరిపుష్టి, ఆరోగ్యము, సంతోషము మొదలైనవి మెండుగా సిద్ధిస్తాయని ప్రజల నమ్మకం.

రూ 2.5 కోట్లతో ఆలయం అభివృద్ధి

అమ్మవారి ఆలయాన్ని రూ 2.5 కోట్లతో అభివృద్ధి చేస్తున్నట్లు చెప్పారు. అమ్మవారి ఆలయం, రాజగోపురం, చుట్టూ ప్రహరీ, వివాహ మండపం వంటి అనేక అభివృద్ధి కార్యక్రమాల నిర్మాణపు పనులు జరుగుతున్నట్లు వివరించారు. 2024 సంవత్సరం చివరి నాటికి పనులు మొత్తం పూర్తవతాయని అన్నారు. 2025 జనవరి నాటికి శ్రీ అద్దంకి నాంచారమ్మ తల్లి ఆలయాన్ని అన్ని హంగులతో అభివృద్ధి చేసి శోభాయ మానంగా తీర్చిదిద్దుతామని ఆలయ నిర్వాహకులు కూరపాటి కోటేశ్వరరావు చెప్పారు.

శ్రీ రామలింగేశ్వర స్వామిదేవాలయంలో వివాహ వేడుకలు

విశాలాంధ్ర-కూచిపూడి : శ్రీ బాలా త్రిపుర సుందరి సమేత శ్రీ రామలింగేశ్వర స్వామి దేవాలయంలో శనివారం అర్ధరాత్రి (తెల్లవారితే ఆదివారం) వేళలో జరిగే కళ్యాణ మహోత్సవాలకు గ్రామంలోని మహిళలు ఉదయం పసుపు కొట్టే వేడుకను కన్నుల పండుగగా మంగళ వాయిద్యాల నడుమ ప్రారంభించారు. ఈ సందర్భంగా జగజ్యోతి కార్యక్రమాన్ని భాగవతుల వెంకట సత్య సేతురామ శర్మ -లక్ష్మీ కనకదుర్గ దంపతులు, సాయి మోహిత్ రామ్- శ్రీలేఖ దంపతులు (హైదరాబాద్) నిర్వహించారు. అలాగే ఎదుర్కోలు ఉత్సవాన్ని పురోహితులుజ్యోశ్యుల కృష్ణ ప్రసాద్ విజయవాడ), విశ్రాంత ఉపాధ్యాయులు పసుమర్తి నారాయణమూర్తి, పసుమర్తి మురళీకృష్ణ, ప్రభుత్వ జూనియర్ కళాశాల విశ్రాంత ప్రధాన చార్యులు వేదాంతం వెంకటశివయ్యలు చలోక్తులతో కూడిన సంభాషణతో సందర్భోచితమైన వాదోపవాదాలతోఆకట్టుకొని భక్తులను భక్తి పారవశ్యంలో ముంచెత్తారు.

రామలింగేశ్వరునికి వెండి ధారాపాత్ర బహుకరణ

విశాలాంధ్ర-కూచిపూడి : కూచిపూడిలో నాట్యాచార్యుల ఇలవేలుపైన శ్రీబాలా త్రిపుర సుందరి సమేత శ్రీ రామలింగేశ్వర స్వామి దేవాలయంలో రామలింగేశ్వరునికి వెండి ధారా పాత్రను కూచిపూడి కి చెందిన వ్యాపార వేత్తచిట్టూరి ప్రభాకర రావు దంపతులు శనివారం బహుకరించారు. శివాభిషేకంలోవినియోగించే 65 వేల రూపాయలు విలువగల ఈవెండిధారా పాత్రను ఆలయ పాలకమండలి కమిటీ అధ్యక్షులు కావూరి భానుమూర్తి, కార్యదర్శి భాగవతుల బాలకృష్ణ ప్రసాద్, ఉపాధ్యక్షులు పసుమర్తి నారాయణమూర్తి సభ్యులు భాగవతులసీతాపతిరావులకు అర్చకులు పెనుమూడి పూర్ణచంద్ర శర్మ, పెనుమూడి సతీష్ కుమార్ ద్వారా అందజేశారు.

బాలస్వామి కుటుంబం సేవ అభినందనీయం

విశాలాంధ్ర-గుడివాడ : నేటి యుగంలో తల్లిదండ్రులను అనాధ ఆశ్రమలలో వదలి వెళ్ళితున్న తరుణంలో 40 సం॥లుగా తండ్రి గంటా బాలస్వామి జ్ఞాపకార్థం పేదలకు, వృద్ధుల కోసం దుస్తులు, భోజనం సాధుపాయులు కల్పించడం అభినందనీయమని ఫాదర్ గుజ్జుల మైఖేలు అన్నారు. శనివారం స్థానిక ఏలూరురోడ్డలోని మౌంట్ కార్మిల్‌మాత (ఆర్సియం) దేవలయంలో గంటా బాలస్వామి కుమారులు, కూమార్తెలు ఏర్పాటు చేసిన భోజనం, టిఫిన్, పండ్లులను ఫాదర్ గుజ్జుల మైఖేల్ చేతుల మీదుగా అందజేశారు. ఈ కార్యక్రమంలో కౌన్సిల్ అధ్యక్షుడు ఏలేటి విలియంజోషి, కౌన్సిల్ సభ్యులు ఇంటి స్వామిదాసు, వీరబత్తిన జీవరత్నం, వంగా ఆనంద్, మహేష్, బాలరాజు, యుత్ సభ్యులు, కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

గొడుగులు వితరణ

విశాలాంధ్ర-గుడివాడ : స్థానిక జగన్నాధపురంలో వేంచేసి ఉన్న శ్రీ భూనీలా సమేత శ్రీ వేంకటేశ్వరస్వామి వారి దేవస్థానమునకు మాటూరి రంగనాథ్ దంపతులు శనివారం రెండు గొడుగులను అందజేశారు. ఈ కార్యక్రమములో దేవస్థానం చైర్మన్ డొక్కు రాంబాబు, సభ్యులు దొండపాటి కృష్ణారావు, వంగపండు బ్రహ్మాజీ, ధనలక్ష్మి, సునీత అలయ ఇఓ పాల్గొన్నారు.

37 వ వారం కొనసాగిన అన్నసంతర్పణ

విశాలాంధ్ర-అవనిగడ్డ : జనసైనికుల ఆద్వర్యంలో అన్నసంతర్పణ కార్యక్రమం 37 వ వారం కొనసాగింది. ఆంధ్రుల అన్నపూర్ణగా పేరొందిన డొక్కా సీతమ్మను ఆదర్శంగా తీసుకుని జనసేన పార్టీ అధ్యక్షులు పవన్ కళ్యాణ్ పిలుపు మేరకు గరికిపాటి రామ్, వివేక్ మిత్ర బృందం ఆద్వర్యంలో ప్రతి శనివారం మధ్యాహ్నం అవనిగడ్డ, కోడూరు రోడ్డులో గల పెట్రోల్ బంక్ వద్ద అన్నసంతర్పణ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా 37 వ శనివారం దివ్య చరణ్, సాకేత వివాహ సందర్భంగా వారి తాత యక్కటి పెదమస్తాన్ ఆర్థిక సహకారంతో నిర్వహించిన అన్నసంతర్పణ కార్యక్రమంలో 200 మందికి పైగా నిరుపేదలకు అన్నసంతర్పణ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తుంగల శ్రీను, అజయ్, కిరణ్‌లతో పాటు పలువురు జనసైనికులు పాల్గొని వారి సేవలందించారు.

శని త్రయోదశి పూజలు

విశాలాంధ్ర-అవనిగడ్డ : రాజశేఖర స్వామి వారి ఆలయ ఆవరణలో వేంచ్చేసి ఉన్న నవగ్రహాలకు పెద్ద ఎత్తున పూజలు నిర్వహించారు. శనిత్రయోదశిని పురస్కరించుకుని శనీశ్వరస్వామికి శనివారం వైభవంగా తైలాభిషేకాలు, విశేష అర్చనలు, పూజలు నిర్వహించారు. అర్చక స్వాములు పవన్ కుమార్ శర్మ, రాజశేఖర శర్మల ఆద్వర్యంలో పూజలు నిర్వహించగా పెద్ద సంఖ్యలో భక్తులు శని ధనాలు సమర్పించుకున్నారు. అలాగే శనికి సంబంధించిన జపాలను సైతం నిర్వహించగా శనీశ్వర స్వామికి నువ్వుల నూనెతో అభిషేకం, నల్ల నూవ్వులు, నల్ల బట్టలు సమర్పించుకున్నారు. సంవత్సరానికి 2 లేక 3 పర్యాయాలు వచ్చే శనిత్రయోదశిని పురస్కరించుకుని ఏలినాటి శనితో బాధపడుతున్న భక్తులు శనీశ్వరునికి పూజలు చేయడం వలన ఉపసమనం పొందవచ్చని అర్చకులు తెలిపారు. ఆలయ కార్యనిర్వాహణాధికారి యార్లగడ్డ శ్రీనివాసరావు ఏర్పాట్లను పర్యవేక్షించారు.

కాశీ విశ్వేశ్వర స్వామి వార్షిక బ్రహ్మోత్సవాలు

విశాలాంధ్ర-విజయవాడ (వన్‌టౌన్): మండలం నున్నలోని శ్రీ కాశీ విశ్వేశ్వర స్వామి వార్ల దేవస్థానంలో మూడు రోజులపాటు జరిగే వార్షిక బ్రహ్మోత్సవాలు సంప్రదాయబద్ధంగా శనివారం ప్రారంభమయ్యాయి. 121 ఏళ్ల చరిత్ర కలిగిన శ్రీ కాశీ విశ్వేశ్వర స్వామి వార్ల దేవస్థానంలో నిర్వహిస్తున్న వార్షిక బ్రహ్మోత్సవాల్లో పాల్గొనేందుకు నున్న, పాతపాడు, కేవీ కండ్రిక, విజయవాడ నగరంలోని పలు ప్రాంతాల నుంచి, చుట్టుపక్కల నుంచి పెద్ద సంఖ్యలో భక్తులు ఆలయానికి తరలివచ్చారు. 'గోపూజ', 'గణపతి పూజ', 'పుణ్యహవచనం', 'పంచగవ్య ప్రార్ధన', 'రక్షా బంధన', 'అఖండ స్థాపన', తదితర ప్రత్యేక పూజా కార్యక్రమాల అనంతరం వార్షిక బ్రహ్మోత్సవాలు ప్రారంభమయ్యాయి. సూళ్లూరుపేటలోని శ్రీ లలితా త్రిపుర సుందరీ దేవి పీఠాధిపతి మునీంద్ర మహరాజ్, జ్యోతిష్య పండితులు, ఆలయ ప్రధాన అర్చకులు, జ్యోతిష్య పండితుడు డాక్టర్ మామిళ్లపల్లి ఫణి కుమార్ ఆధ్వర్యంలో రుత్వికుల బృందం ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం సాయంత్రం రుత్వికులచే నిత్యార్చన, యాగశాల ప్రవేశం, వాస్తు పూజ, వాస్తు హెూమం, అంకురార్పణ, ధ్వజారోహణం తదితర ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఈ పూజా కార్యక్రమాల్లో భక్తులు ధ్వజారోహణంలో పాల్గొనేందుకు పోటీ పడ్డారు. బ్రహ్మోత్సవాలలో భాగంగా తొలిరోజు ప్రారంభ పూజల్లో పలువురు దంపతులు పాల్గొన్నారు. అయితే యాగశాల ఆవరణలో ఏర్పాటు చేసిన 'అష్ట మంగళాలు' భక్తులను విశేషంగా ఆకట్టుకున్నాయి. రెండో రోజైన ఆదివారం 'దివ్య కల్యాణ మహోత్సవం' నిర్వహించనున్నట్లు ప్రధాన అర్చకుడు డాక్టర్ మామిళ్లపల్లి ఫణికుమార్ తెలిపారు. ఈ కార్యక్రమంలో దేవాదాయ శాఖ గ్రేడ్-1 ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ ఎన్ అరుణ, ఆలయ అధికారి బివి సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.

క్షయపై అవగాహన అవసరం

విశాలాంధ్ర-విజయవాడ (వన్‌టౌన్): క్షయ వ్యాధి పై సామాజిక అవగాహన కలిగి ఉండాలని షేక్.రాజా సాహెబ్ ప్రసూతి ఆస్పత్రి వైద్యులు ఏ.శివాజీ అన్నారు. శనివారం ప్రపంచ క్షయ నివారణ దినోత్సవం సందర్భంగా ఆస్పత్రి వైద్యులు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా శివాజీ మాట్లాడుతూ క్షయ వ్యాధి సరైన అవగాహన లేకపోవడంవల్ల చాలా మంది ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. వ్యాధి ప్రాథమిక దశలోనే చికిత్సపొంది ప్రతి రోజు మందులు తీసుకుని, సరైన పౌష్టికాహారం తీసుకుంటే వ్యాధిని నివారించవచ్చన్నారు. ఈ కార్యక్రమంలో ఆస్పత్రి వైద్యులు, సిబ్బంది పాల్గొన్నారు.

కిటకిటలాడిన శివాలయాలు

విశాలాంధ్ర-నందిగామ: మండలంలోని పలు శైవ క్షేత్రాలు భక్తులతో కిటికెట్లాడాయి శనివారం శని త్రయోదశి పర్వదినాన్ని పురస్కరించుకొని తెల్లవారు జాము నుండి భక్తులు ఆలయాల వద్ద బారులు తీరి నవగ్రహాలకు ప్రత్యేక పూజలు నిర్వహించారు, నందిగామ పట్టణం రామ లింగేశ్వర స్వామి దేవాలయం,భాస్కర్ ఆనంద ఆశ్రమం లో నవగ్రహాలకు అర్చక స్వాములు దండిబొట్ల బాలకృష్ణ శాస్త్రి, వైఎస్ఆర్ కే ప్రసాద్ శర్మ, దుర్భాకుల ఆంజనేయ ప్రసాద్ శర్మ, శేష సాయి శర్మ ఆధ్వర్యంలో శనీశ్వర స్వామి వారికి తైలాభిషేకాలు పూజలు జరిగాయి.

పెళ్లి కుమారుడైన నెమలి వేణుగోపాలస్వామి

విశాలాంధ్ర-గంపలగూడెం : ఉమ్మడి కృష్ణా జిల్లాలో విశిష్ట ఆలయంగా విరాజిల్లుతున్న గంపలగూడెం మండలం నెమలి శ్రీ వేణుగోపాల స్వామి ఆలయంలో వార్షిక బ్రహ్మోత్సవ వేడుకల్లో భాగంగా స్వామివారిని పెళ్లి కుమారులు చేసే ఘట్టం ఈరోజు శనివారం కనులవిందుగా జరిగింది. ముందుగా స్వామికి ఆలయ ప్రధాన అర్చకులు తిరునగరి. గోపాలచార్యులు పంచామృతాలతో అభిషేకం, నూతన వస్త్రాల సమర్పణ, ప్రత్యేక అలంకరణ చేశారు. ఆలయ కమిటీ చైర్మన్ కావూరి .శశిరేఖ, సహాయ కమిషనర్ నూతక్కి. వెంకట సాంబశివరావు ,పాలకవర్గ సభ్యులు, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.